జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రాడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

సంపుటి 16 సంచిక 134 విశాఖపట్నం శనివారం 06 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

# చట్ట సభల్లో అన్ని కులాలకు సమన్యాయం

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు కటికల శివ భాగ్యారావు

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): చట్ట సభల్లో అన్ని కులాలకు సమన్యాయం దక్కేలా ఆల్ తెలుగు ప్రజా పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. కుల జనాభాను బట్టి ఎన్ని సీట్లు ఇవ్వాలో నిర్ణయిస్తామని , కుల జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో అన్ని కులాల కు ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో పట్టుమని పది శాతం కూడా లేని రెండు కులాలు మాత్రమే అన్ని పదవులు తీసుకున్నారని, వారికి ఎమ్మెల్యే గా పోటీ చేయాలంటే 90%శాతం ఉన్న జనాభా ఈ 10 %శాతం ఉన్న వాళ్ళని ఆడుకుంటున్నారని ఇకనుంచి అలా టికెట్స్‌ను అడుక్కునే విధానానికి స్వస్తి పలికి ప్రతి కులం నుంచి దమ్మున్న నాయకుడికి ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడికి మాత్రమే మా పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు అంబేద్కర్ ఆశయాల ప్రకారం కుల జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే గా పోటీ చేయించాలనే సంకల్పంతో ఒక్కొక్క కులం నుంచి ఒక సమన్వయకర్తను నియమిస్తున్నామని,ఈ సందర్భంగా ప్రతీ కులం నుండి సరైన ప్రాతినిధ్యం కోసం పార్టీ ని సంప్రదించాలని ఆయన ప్రజలకు



విజ్ఞప్తి చేశారు. అందుకోసం పార్టీలో ప్రతి కులం నుండి ఒక రాష్ట్ర సమన్వయ కర్త అనే పదవిని ఏర్పాటు చేశామని, ఆరాష్ట్ర సమన్వయకర్తవారి కుల జనాభా ప్రకారం ఎన్ని సీట్లు ఇవ్వాలి ఏ స్థానాల్లో ఎవరెవరిని నిలబెట్టాలి అనే వివరాలను వారు చర్చించి నిర్ణయిస్తారని , ఇతర కులాల్లో వారితో కూడా సంప్రదించి వారిని కూడా పోటి చేయటానికి సిఫార్సు చేయవచ్చునని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు

# లబ్ధి అందని అర్హుల ఖాతాల్లో నగదును జమ చేసిన జగన్

తాడేపల్లి : అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందనివారికి మరో అవకాశమిస్తూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. గత ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందనివారికి నిధులను సిఎం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ లబ్ధిదారులెవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కాకూడదన్నారు. అర్హత



ఉండి సాంకేతిక కారణాలతో లబ్ధి అందనివారికి నగదు జమ చేస్తున్నామని తెలిపారు. 68,990 మందికి రూ. 97.76 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి 6 నెలలకోసారి ఈ నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గత 55 నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2,46,551 కోట్లు అందించామన్నారు. వలంటీర్లు స్వయంగా వెళ్లి లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించాలని సిఎం ఆదేశించారు.


# జపాన్‌లో 92కి చేరిన భూకంప మృతుల సంఖ్య



టోక్యో : జపాన్‌లో భూకంప మృతుల సంఖ్య 92కి చేరింది. గల్లంతైన వారి సంఖ్య 242కి చేరిందని అధికారులు శుక్రవారం తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం రోజున 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. అనంతరం వందలాదిగా వచ్చిన ప్రకంపనలకు సుమారు 330 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు.ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గురువారం మధ్యాహ్నం వాజిమాలోని వారి నివాసాల శిథిలాల నుండి ఇద్దరు మహిళలను బయటకు తీసినట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో నోటో ద్వీపకల్పంలోని ఓడరేవు నగరమైన వాజిమా కూడా ఒకటి. ప్రకంపనల తీవ్రతకు అగ్ని ప్రమాదం సంభవించడంతో వందలాది ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాంతమంతా మసి, పొగ వ్యాపించి ఉన్నాయి.సుజు ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఫిషింగ్ బోట్లు మునిగిపోయాయి. సునామీ ధాటికి బోట్లు ఎగిరిపడ్డాయి. ఇషికావా ప్రాంతానికి విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయాయి. సుమారు 30,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, రెండు సమీప గ్రామాలు సహా 89,800 గృహాలకు నీటి పంపిణీ నిలిచిపోయింది. వందలాది మంది ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి కేశినేని నాని సై

విజయవాడ : ఎంపీ కేశినేని నానికి టీడీపీ అధినేత చంద్రబాబు ఈసారి విజయవాడ ఎంపీ సీటు ఇచ్చేదిలేదని తేల్చి చెప్పిన క్రమంలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.. ఈ మేరకు ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పరోక్షంగా హింట్ ఇచ్చారు.. . తనని వద్దని చంద్రబాబే అనుకున్నారని, తాను అనుకోలేదని ఆయన అన్నారు. తన మీద, విజయవాడ ప్రజల మీద తనకు నమ్మకం ఉందని, తానేం చేయాలో కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు. ఇండిపెండెంట్ గా పోటీ చేసినా గెలుస్తానని తాను



ఇంతకు ముందే చెప్పానన్నారు. పదేళ్లుగా విజయవాడను ఎంతో అభివృద్ధి చేసిన తాను ఖాళీగా ఉంటే కార్యకర్తలు ఊరుకుంటారా ? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు తాను వెన్నుపోటు పొడవలేదని.. పొడిస్తే ఇంకా మంచి పొజిషన్ లో ఉండే వాడినని నాని చెప్పారు. విజయవాడ ఎంపీగా తాను హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీకి వెళ్లాలంటే ఒక ఫ్లైట్ కాకుంటే మరొక ఫ్లైట్ చూసుకోవాలని.. ఏ ఫ్లైట్ లేకపోతే ప్రైవేట్ జెట్ లో వెళ్లాలి కదా.. అంటూ పార్టీ మార్పు గురించి సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. నామినేషన్ ల చివరి రోజు వరకు నాన్చకుండా ఎన్నికలకు చాలా ముందుగానే తనకు టికెట్ లేదని చెప్పారని, ఇందుకు చంద్రబాబుకు థ్యాంక్స్ అని అన్నారు. తాను మీడియాను పట్టించుకోవడాన్ని తాను ఎప్పుడో మానేశానని చెప్పారు. మీడియాకు మసాలా కావాలని తినబోతూ రుచులెందుకని, ఒకేరోజు అన్ని విషయాల గురించి మాట్లాడటం ఎందుకని అన్నారు. మీడియా తన విషయంలో ఎన్ని రాతలు రాసుకున్నా భయం లేదని తేల్చి చెప్పారు కేశినేని నాని .

## పొత్తులపై తుది నిర్ణయం అధిష్ఠానానిదే..

### బీజేపీ నేత దగ్గుబాటి పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఏపీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. బీజేపీ, టీడీపీతో కలిసి వెళ్తామని జనసేనాని పవన్ కళ్యాణ్ మొదట్నుంచి చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు బీజేపీ మాత్రం తమ నిర్ణయంలో వెనుకడుగు వేసినట్లు కనిపిస్తుంది. టీడీపీతో కలిసి వెళ్లడంలో సందిగ్ధత వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తున్నది. **(మిగతా 2లో..)**

# ఖర్గే, వేణుగోపాల్ తో వైఎస్ షర్మిల భేటీ



ఢిల్లీ: ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేతో వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తో పాటు, అగ్రనేత కేసీ వేణుగోపాల్ తో వై.ఎస్. షర్మిల భేటీ అయ్యారు. సమావేశానికి మాణిక్కం ఠాగూర్ హాజరయ్యారు.తాజా రాజకీయాలపై నేతలతో చర్చించారు. తనకు బాధ్యతలు అప్పగించే అంశంపై చర్చలు జరుగుతున్నాయని షర్మిల తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. ఏ భాధ్యతలు ఇచ్చినా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అయితే కాంగ్రెస్ హై కమాండ్ ఏ బాధ్యతలు అప్పగిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# 600 మార్క్‌ను దాటిన జేఎన్.1 కేసులు..

## కర్ణాటకలో అత్యధికం

ఢిల్లీ: దేశంలో కరోనా వైరస్ సబ్ వేరియంట్ జేఎన్.1 విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ కేసులు తాజాగా 600 మార్క్‌ను దాటాయి. జనవరి 4వ తేదీ వరకూ ఈ తరహా కేసులు దేశవ్యాప్తంగా 619కి పెరిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.మొత్తం 12 రాష్ట్రాల్లో జేఎన్.1 వైరస్ కేసులు బయటపడ్డాయి. అందులో కర్ణాటకలో అత్యధికంగా 199 కేసులు వెలుగుచూశాయి. ఇక కేరళ, మహారాష్ట్ర రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కేరళలో జేఎన్.1 కేసులు 148 నమోదు కాగా, మహారాష్ట్రలో 110 వెలుగుచూశాయి. ఢిల్లీలో 15, గోవాలో 47, గుజరాత్‌లో 36, ఆంధ్రప్రదేశ్‌లో 30, తమిళనాడులో 26, రాజస్థాన్‌లో నాలుగు,




తెలంగాణలో రెండు, ఒడిశా, హర్యానాలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 619 కేసులు నమోదయ్యాయి.మరోవైపు జేఎన్.1 2.86 రకానికి చెందిన ఈ జేఎన్.1 ఉ వరకాన్ని ప్రత్యేకమైన 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించిన విషయం తెలిసిందే. దీని వ్యాప్తి వేగంగా ఉన్నప్పటికీ.. ముప్పు తక్కువేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో ఈ రకం కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుతం దేశంలో రోజూవారీ కరోనా వైరస్ కేసులు భారీగానే నమోదవుతున్నాయి. అయితే, అదే సమయంలో కోలుకుంటున్న వారి సంఖ్య కూడా రోజూవారీ కేసులకు సమానంగా ఉండటం కాస్త ఊరట కలిగిస్తోంది. తాజాగా 24 గంటల వ్యవధిలో 761 కొత్త కేసులు బయటపడగా.. నిన్న 838 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. ప్రస్తుతం దేశంలో 4,334 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 12 మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఐదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
PAY BACK TO SOCIETY SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపాలన ప్రతినిది: ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల పట్టణంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో లో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్ లను జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి మునిసిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి లు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఆర్. యస్ షాహిద్కడప జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు.పసుపులేటి గురు సాయి దత్త.ఉపాధ్యక్షుడు బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.జనరల్ సెక్రెటరీ లుపి.జయకర్, షేక్ అబ్దుల్ కాధర్ కల్లూరు రుద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి




ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్: కడప జిల్లా బద్వేల్ పట్నం నందుమున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ ఈరోజు బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన జి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పలికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాలు వర్తింపజేయాలని అడగడమే నేరమని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం మొండిగా బెషజాలకు పోకుండా ప్రజా ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని సమ్మె నివారణకు ముందుకు రావాలని కోరారు.మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు ఇచ్చి ఉ ద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పట్టణాల విస్తరణతో కార్మికుల సంఖ్యను పెంచడంతోపాటు , ఆప్కాస్ ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు .ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు చెల్లించాలని.శాశ్వత ఉద్యోగులకు ఆర్జిత సెలవులు, జీపీఎఫ్ ఖాతాలు, హెల్త్ కార్డుల్ని జారీ చేయాలని డిమాండ్ చేశారు.నాన్ మస్టర్ రోల్ ఉ ద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి , కరవు భత్యం చెల్లింపు, పాఠశాలల్లో అయాలకు కనీస వేతన చెల్లింపు ఇవ్వాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఈపీఎఫ్ ఈఎస్ఐ ల సమస్యలను పరిష్కరించి ప్రతి నెల వారి అకౌంట్లో జమ చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సీనియర్ నాయకులు జెవి రమణ రావు మున్సిపల్ యూనియన్ నాయకులు దేవా వెంకటరెడ్డి నరసయ్య నరసింహులు వెంకటేశు నాగేంద్రబాబు పుల్లమ్మ స్లివమ్మ అమృతయ్య వెంకటరమణ వైవి రమణ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు,

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జాతీయ అవార్డులలో మరోసారి సత్తాచాటిన ఆంధ్ర ప్రదేశ్

### స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు

విజయవాడ: స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జాతీయ స్థాయి పురస్కారాలలో పలు అవార్డుల కైవసం చేసుకోవటం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మరోసారి సత్తాచాటిందని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద పారిశుధ్య సర్వేలో దేశంలోనే అత్యుత్తమ నగరాలుగా గ్రేటర్ విశాఖ , విజయవాడ, తిరుపతి, గుంటూరు నగర పాలక సంస్థలు 2023 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అవార్డులు దక్కించుకున్నాయన్నారు. పులివెందుల పురపాలక సంఘం రాష్ట్ర స్థాయిలో అవార్డు కైవసం చేసుకుందన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ 2021, 2022, 2023 సంవత్సరాలలో వరుసగా ఇండియా క్లీనెస్ట్ సిటీ, క్లీన్ స్టేట్ క్యాపిటల్, జాతీయ అవార్డు అవార్డులను పొందిందన్నారు. విశాఖ నగరం 2021 నుండి 2023 వరకు వరుసగా బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్, క్లీన్ బిగ్ సిటీ, జాతీయ అవార్డు సాధించిందన్నారు. తిరుపతి నగరం బెస్ట్ స్మాల్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ (2021), సఫాయి మిత్ర సురక్షిత్ ప్రెసిడెంట్ అవార్డు (2022), జాతీయ అవార్డు (2023) దక్కించుకుందన్నారు. పుంగనూరు పురపాలక సంఘం 2021, 2022 సంవత్సరాలలో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డులను, పులివెందుల 2022 సంత్సరంలో ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ అవార్డును, 2023లో స్టేట్ అవార్డులను దక్కించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి మంచి ఫలితాల దిశగా పునరంకితం అవుతామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్గనిర్దేకత్వ, విప్లవాత్మక నిర్ణయాల వల్లే అవార్డులు గత మూడేళ్లలో మంచి ఫలితాలు సాధించగలిగామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు జాతీయస్తాయి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడమే ఇందుకు నిదర్శనమని గంధం చంద్రుడు స్పష్టం చేసారు. పారిశుధ్య నిర్వహణలో పట్టణాభివృద్ధి శాఖ అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నదని ముఖ్యమంత్రి సైతం ప్రశంసించారని, పురపాలక శాఖ మంత్రి ఆదిమూల పు సురేష్ అందిస్తున్న సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి నిరంతర పర్యవేక్షణ, సమీక్షలు, మార్గదర్శకత్వం అవార్డుల సాధనకు ఎంతో ఉపకరించాయన్నారు.

## దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్: చీరాల ఎమ్మెల్యే బలరామ్

### మళ్లీముఖ్యమంత్రిగా జగన్నే గెలిపించుకుందామని పిలుపు

చీరాల, జనవరి 05, ప్రజాపాలన : దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్న ముఖ్యమంత్రి, కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ను గెలిపించుకుందామని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.హై స్కూల్ ఆవరణలోని,



ఓపెన్ ఎయిర్ థియేటర్లో జరిగిన,నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బలరామ్ పాల్గొన్నా రు. చీరాల మండలంలోని వారికి సంబంధించి, వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, పాద యాత్రలో ఇచ్చిన హామీ నెరవేరుస్తూ, వృద్ధాప్య పెన్షన్ను దేశంలోనే అత్యధికంగా, రూ.3 వేలకు పెంచి ఇస్తున్న ముఖ్యమంత్రి, కేవలం జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. వాలంటీర్ల ద్వారా దేశంలోనే ఎక్కడా లేని విధంగా, గడప వద్దకే పెన్షన్లు పంపిణీ చేయిస్తున్న ఘనత, సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు పెంచి, నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదని, పేదలు, వృద్ధుల జీవితాలు మారాలని, పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, తమను తాము పోషించుకోలేని పరిస్థితి,రాష్ట్రంలో ఎక్కడా ఉండరాదని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా, 66.34 లక్షల మందికి మంచి జరిగేలా పెన్షన్, సెలవైనా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో కలిపి, ఒక్క చీరాల మండలంలోనే, 11714 మంది లబ్ధిదారులకు, అక్షరాల 3కోట్ల 34లక్షల 36వేల 316రూపాయలు, నేరుగా లబ్ధిదారుడి గడప వద్ద అందించడం జరుగు తుందన్నారు. నూతన పెన్షన్లను వైసిపి నేతలు, అధికారులతో కలిసి, లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ.సరోజిని, ఎంపీ డీఓ. నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండలపార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు బోయిన కేశవులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, జేసీఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, బుర్ల మురళీకృష్ణ, చిన్ని లీలాధర్, పృథ్వీ ధనుంజయ, ఎరిపిల్లి రమణ, గోలి నాగరాజు, దివి జయరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, పర్వత నేని శ్రీనివాస రావు, శీలం వెంకటేశ్వరమ్మ, పిట్టు పోలయ్య, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, దుడ్డు మార్క్, బక్కా అద్దంకి రెడ్డి, బక్కా శ్రీనివాస రెడ్డి, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, షేక్ ఆజాద్, షేక్ మస్తాన్, షేక్ ఖాదర్, మాచర్ల ఆంజనేయులు, పాలిబోయిన పెద్ద అంకిరెడ్డి, దేవరపల్లి అబ్రహం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రూప్-2 అవగాహన సదస్సు హాజరుకానున్న ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ లక్ష్మణరావు



చీరాల, జనవరి 05, ప్రజాపాలన : చీరాల పావరాజుతోట ఎన్ జె రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణమండపంనందు, ఈ నెల 6వ తేది సాయంత్రం 4:30 గంటలకు, గ్రూప్-2 పోటీ పరీక్ష పై, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, యుటియఫ్ సహాధ్యక్షులు బి.భిక్షాలుబాబు, జిల్లా కార్యదర్శి షేక్. జానీబాషా లు తెలియజేశారు.ఈ సదస్సులో కృష్ణా, గుం టూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణులు కె.యస్.లక్ష్మణరావు పాల్గొని, గ్రూప్-2 పరీక్ష పట్ల అవగా హన కల్పిస్తారని, గ్రూప్-2 సిలబస్ కు సంబంధించిన విషయాలు, ప్రామాణికమైన పుస్తకాలు, ప్రిపరేషన్ ప్రణాళిక వంటి అంశాలను, బోధి స్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుమారు 900 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు, నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, చీరాల పరిసరప్రాంత నిరుద్యోగ అభ్యర్థుల ప్రయోజనంకోసం, ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలి యజేశారు.సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ-ఆంధ్రుల చరిత్ర, భారత సమాజం అనే రెండు పుస్తకాలను, ఉచితం గా అందజేయడం జరుగుతుందన్నారు. చీరాల,పరిసర ప్రాంత నిరుద్యోగులు,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వంటావార్పు చేసి నిరసన తెలియజేసిన మునిసిపల్ కార్మికులు



చీరాల, జనవరి 05, ప్రజాపాలన : చీరాల మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పదకొండవ రోజుకు చేరుకున్న సందర్భంగా, శుక్రవారం సమ్మెలోభాగంగా, వంటా వార్పు కార్యక్రమం ద్వారా, తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు శిబిరం వద్దనే వండుకొని, శిబి రంలోనే తిని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య, ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి బందెల రవికుమార్ లు మద్దతుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలు గాలికొది లేసి, కార్పొరేట్ సేవలో ఎన్నికల వ్యూహాలు రచించే పనిలో వున్నారన్నారు. ఒకవైపు వేల కోట్ల లో పెట్టుబడిదారులకు, రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం, కార్మికుల జీతాలు పెంచేందుకు డబ్బులు లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలపై భారాలు మోపుతూ, పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం కార్మికుల జీతాలు ఎందుకు పెంచదని ప్రశ్నించారు.ఎన్నికల వేళ ప్రభుత్వం భేషజా లకు పోకుండా, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో సిఐటీయు, ఏఐటీయుసి నాయకులు నలతోటి బాబూరావు, ఎమ్.వసంతరావు, బత్తుల శామ్యూల్, అచ్యుతుని బాబూరావు, కోటి దాసు, వై.సింగయ్య, ఎన్.రాజు, ఎమ్.శంకర్, డి. మాల్యాద్రి, డి.వందనం, బి.శ్రీనివాసరావు, ఎమ్.శ్రీనివాసరావు, జి.ఇమ్మానియేలు, జి.కోటేశ్వరి, జి.మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొత్తులపై తుది నిర్ణయం అధిష్ఠానానిదే..

(మొదటిపేజీ తరువాయి)



ఈ సందేహాలకు తమకు పొత్తులు అవసరం లేదని.. పొత్తులు కోరుకునే వాళ్లే తమతో చర్చలకు రావాలని బీజేపీ నేత సత్యకుమార్ చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చింది. ఈ క్రమంలో జనసేనతో పొత్తుపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి క్లారిటీ ఇచ్చారు. నాదెండ్ల మనోహర్తో భేటీ అనంతరం ఆమె మాట్లాడుతూ.. జనసేన తమ మిత్రమే పక్షమేనని స్పష్టతనిచ్చారు. టీడీపీతో పొత్తుపై పవన్ కళ్యాణ్ ప్రకటన తర్వాత తొలిసారిగా గురువారం బీజేపీ నాయకులతో జనసేన నేత నాదెండ్ల మనోహర్ కలిశారు. ఈ భేటీ అనంతరం దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. బీజేపీ జాతీయ నేత శివప్రకాశ్ను కలవడం కోసమే నాదెండ్ల మనోహర్ వచ్చారని ఆమె తెలిపారు. పొత్తులతో పాటు పార్టీ బలోపేతంపై చర్చించామని పేర్కొన్నారు. పొత్తులపై అంతిమ నిర్ణయం అధిష్ఠానానిదేనని స్పష్టం చేశారు. ఇక నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. శివప్రకాశ్ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చానని తెలిపారు. పొత్తులపై మాట్లాడే సమయం ఇది కాదని.. మరోసారి అన్ని విషయాలు వివరిస్తానని చెప్పారు.

## సమ్మెలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ను బలవంతంగా, బెదిరించి విధుల్లోచేరమని హుకుం జారీ చేసిన వారిపై కోర్టుకు వెళ్తాం: సి ఐ టి యు




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: 25 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ ,ప్రజాస్వామ్య పద్ధతిలో వేతనాలు పెంచాలని, మున్సిపల్,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తు ఉంటే ప్రభుత్వం విధుల్లో చేరాలని బెదిరించడం దుర్మార్గమని, సిఐటియు పట్టణ కార్యక్రమంలో జరిగిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ..... ప్రభుత్వం జిల్లా అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పడం బెదిరించడానికి నిదర్శనం అన్నారు.గతంలో తమిళనాడు ప్రభుత్వం ఉద్యోగులను తీసేసినప్పుడు గౌరవ సుప్రీంకోర్టు న్యాచురల్ గా తొలగించడం సరైనది కాదు. వెంటనే వీదుల్లోకి తీసుకోవాలని తీర్పు ఇచ్చిందని అని గుర్తు చేశారు. కార్మికులను చర్చల పేరుతో కాలయాపన చేస్తూ అంగన్వాడీలను తీవ్ర మనోవేదన గురి చేయడం దారుణం అని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు తెలంగాణ కన్నా అదనంగా 1,000/- ఇస్తామని హామీ ఇచ్చారని,హామీని నెరవేర్చాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత పేరు చెప్పి మహిళలు సమ్మె చేస్తూ ఉంటే పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. ఇచ్చిన హామిని అమలు చేయాలని అడగడం ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు.గతంలో అందరూ కూడా పోరాటాలు చేసి ,ఇప్పుడు ఆ పోరాటాలు చేయడం కరెక్ట్ కాదని చెప్పడం అవివేకానికి నిదర్శనం అని తెలిపారు. మున్సిపల్, అంగనవాడి, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి,26,000/- వేతనం పెంచి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అంగన్వాడీలను బెదిరించి బలవంతంగా విధుల్లో చేరాలని ఉకుమ్ జారీ చేసిన అధికారులు పైన కోర్టుకు వెళ్తామని తెలిపారు. కోర్టులు ఇచ్చిన తీర్పు అనుగుణంగా పాలకులు, అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, కో కన్వీనర్ డి. హరి, పట్టణ నాయకులు రాజగోపాల్, చిన్ని పాల్గొన్నారు

## వైసీపీ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు



నరసాపురం, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు, బొమ్మిడి నాయకర్ నాయకత్వం పట్ల ఆకర్షితులైన నరసాపురం పట్టణం 28వ వార్డుకు చెందిన మానేపల్లి సాయి, గంటా బాబీ, చిక్కాల ఆంజనేయులు, చెరుకువాడ శ్రీనివాస్, మల్కిపురం సత్యనారాయణ, చిక్కాల వెంకటేష్, మల్కిపురం లక్ష్మణ్, మల్కిపురం రాంబాబు, వర్ధనపు సురేష్, ఆచంట అభిషేక్, బాబీ వారి అనుచరులు సుమారు 100 మంది శుక్రవారం నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు వర్ధనపు ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వారికి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నిప్పులేటి తారకరామారావు, గంటా కృష్ణ, రావూరి సురేష్ ,వట్టిప్రోలు సతీష్, పులి భుజంగరావు, గ్రంధి నాని, దేశినీడి ధర్మారావు, కొండవీటి వెంకటేష్, దేవరపు బాబీ, ఓలేటి దేవి, కొండవీటి రజినీ, దేశినేడి గంగాధర్ పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మహాసభను విజయవంతం చేయాలి



నరసాపురం, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో నిర్వహించనున్న రా.. కదలిరా బహిరంగ మహాసభలో పాల్గొననున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పాల్గొని ఆచంటలో జరగనున్న రా కదలిరా భారీ బహిరంగ సభకు నరసాపురం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని మహాసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉ మామహేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, ప్రతి సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, భూపతి నరేష్, మల్లాడి మూర్తి, సంకు భాస్కర నాయుడు, బర్రె మురళి, కోరాడ పాపారావు, కోటిపల్లి గోపాలం ముస్సూడి రవి పాల్గొన్నారు.

## జిల్లా బ్రాహ్మణ కన్వీనరుగా సంతోష్ నియామకం

భీమవరం, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనరుగా భీమవరం పట్టణానికి చెందిన చెరకుపల్లి సంతోష్ ను నియమించినట్లు పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కె.అచ్చంనాయుడు ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను తోట సీతారామలక్ష్మి సంతోష్ కు అందజేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ కలిగి బ్రాహ్మణ యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా, భీమవరం బ్రాహ్మణ సమైక్య అధ్యక్షునిగా బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్న సంతోష్ ను జిల్లా కన్వీనరుగా నియమించడం అభినందనీయమని పార్టీకి అంకిత భావంతో పనిచేసే వారందరికీ ఉన్నత పదవులు లభించడం తెలుగుదేశం పార్టీలోనే జరుగుతుందని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేస్తూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, బ్రాహ్మణ సాధికార కమిటీ నాయకులు వేలూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ భీమాతో ప్రతి కుటుంబానికి భద్రత

భీమవరం, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : వైయస్సార్ భీమాతో ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భద్రత కల్పించారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన చేబ్రోలు నాగేశ్వరరావు, 39 వ వార్డుకు చెందిన మానేపల్లి తాతారావులు ఇటీవల మరణించడం తో వారి



కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన చెరో ఐదు లక్షల రూపాయల నగదును శుక్రవారం గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతతో పాటు వైయస్సార్ భీమా పథకాన్ని కూడా వర్తింప చేస్తున్నామని అన్నారు. వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో 25 లక్షల వరకు విలువైన వైద్యాన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన వెల్లడించారు. ప్రజల ఇంటి వద్దకే వైద్యాన్ని తీసుకురావడం జరిగిందని ప్రజలు తమ ఆరోగ్య భద్రతకై ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బాలాజీ సింగ్ పాడే మోసిన శ్రీ రామ్ బ్రదర్స్

జగ్గయ్యపేట జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి సత్య నారాయణపురం నకు చెందిన తెలుగుదేశం పార్టీ నా యకులుమాజీ వార్డ్ కౌన్సిలర్ బొందిలి



బాలాజీ సింగ్ గుండెపోటుతో మరణించారు. ఆయనఅంతి మయా త్రలో టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట ని యోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రా జగోపాల్ తాతయ్య వారి సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబులు పాల్గొని భౌతిక కాయా న్ని శ్మశాన వాటిక వరకు మోశారు, అంతిమ కార్యక్ర మాలు పూర్తి అయ్యేవరకు ఉ ండి వారి కుమారులకు ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అండగా నిలు స్తామని తెలియచేశారు. రాజకీయ నాయకుల్లో అం తిమయాత్రలో పాల్గొనడం వరకు మాత్రమే చాలా మంది నాయకులు చేస్తూ ఉంటారు కానీ వీరికి ఒక ప్రత్యేకమైనటువంటి స్థానం అన్ని వర్గాల్లో అన్ని కు లాల్లో ఉన్నదట్లుగా చెప్పవచ్చుఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారు చాలావరకు చినబాబు లాంటివారు కొంతమంది మాత్రమే మచ్చుకి మనకు చూస్తూ ఉంటాం

## అంగన్వాడి వర్కర్స్ నిరాహార దీక్షకు మద్దతుగా ఆర్థికంగా సహకరించిన యుటిఎఫ్ మండల శాఖ

గోకవరం ప్రజా పాలన జనవరి 5: మండల కేంద్రమైన గోకవరం గ్రామం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ కు యుటిఎఫ్ గోకవరం మండల శాఖ,జిల్లా నాయకులు వారికి మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి కే నాగభూషణం విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం ఇరవై



వేల రూ. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని,మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఐ.సి.డీఎస్ కి బడ్జెట్ పెంచాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, హెల్పర్ల కు ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉ ద్యోగం,భీమ ఇవ్వాలని. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు, పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. గోకవరం మండల శాఖ యూటీఎఫ్ అధ్యక్షులు ఆర్. హరినాథ్, ప్రధాన కార్యదర్శి పంతం త్రిమూర్తులు, గౌరవాధ్యక్షులు యస్.కుమార్, సహాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీల సెంటర్లకు వేసిన తాళాలను బద్దలు కొట్టి అంగనవాడి స్థానంలో వాలంటీర్లను పెట్టి సెంటర్లను నడపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వాలంటీర్లకు అంగన్వాడి సెంటర్ లను నడిపేందుకు ఏమి అనుభవం ఉందని వాళ్ళని సెంటర్ల వద్ద పెట్టారని అంగన్వాడి సెంటర్ లలో రికార్డులు ఏమైనా మాయమవుతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. అంగన్వాడీలను దొంగలుగా చిత్రీకరించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరు చేస్తున్న సమ్మెకు యు టి ఎఫ్ గోకవరం మండల శాఖ పక్షంగా ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ గోకవరం మండల ఉపాధ్యాయులు టి.వి.వి.ఆర్.ఎల్.నారాయణరావు,పి.వి.ఎస్.ఎస్.డి ప్రసాద్,ఎస్. విశ్వనాథం,పి.బాలు దొర,సన్ని శ్రీను,బి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా ప్రధాన నరేంద్ర మోడీ పనిచేస్తున్నారు

**జిల్లా బిజెపి అధ్యక్షుడు చెలుకూరి రామ్ కుమార్**



గోకవరం ప్రజా పాలన జనవరి 5: దేశాభివృద్ధి లక్ష్యంగా ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని జిల్లా బిజెపి అధ్యక్షుడు చెలుకూరి రామ్ కుమార్ అన్నారు. శుక్రవారం గోకవరం పంచాయతీ కార్యాలయంలో వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు చెలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ నారి శక్తి వందన కార్యక్రమం ద్వారా మహిళా రిజర్వేషన్ చట్టం ప్రవేశపెట్టి దేశంలో సగ భాగమైన మహిళలకు చట్టసభలలో ప్రాతినిధ్యం ఉ ండేలా 33% రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ద్వారా దేశంలో చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాల కోసం పలు సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన లో భాగంగా రాష్ట్రంలో సుమారు ఒక కోటి 22 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు ను మంజూరు చేశారు అని తెలిపారు. ప్రధానమంత్రి దేశాభివృద్ధి లక్ష్యంగా పలు సంస్కరణలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె పద్మజ, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, పంచాయతీ కార్యదర్శి టెంకాల శ్రీనివాసరావు , బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కోసూరు సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి మట్టా మంగరాజు, బిజెపి మండల అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, కోనా సురేష్, బత్తుల వెంకన్న బాబు, ఇనకోటి బాపన్న దొర, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రారంభోత్సవాలతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.హల్ చల్

ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల మండల పరిధిలోని రామాయపల్లె గ్రామంలో శుక్రవారం ఎంఎల్సీ గోవిందరెడ్డి 2.50 కోట్లతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను, ప్రారంభించడం జరిగింది, తరువాత పోరుమామిళ్ల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో డిసిసి బ్యాంక్ కు భూమి పూజ చేశారు. అనంతరం బి. కోడూరు మండలంలో 2.50 కోట్లతో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ ను , 45 లక్షల రూపాయలతో



నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎం ఎల్ ఏ సుధా, యువజన నాయకుడు ఆదిత్యరెడ్డి, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండు రమణా రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల వైస్ ఎంపీపీలు సి.బాషా, చెన్ను రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు శారదమ్మ , వైఎస్ఆర్పిపి నాయకులు వసంత, జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీ నారాయణరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రమణారెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవి, కో ఆప్షన్ నెంబర్ అల్లా, నరసింహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవసారి రక్తదానం చేసిన పాత్రికేయుడు



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: శ్రీ అవధూత కాశినాయన మండలం వద్దమాను గ్రామానికి చెందిన సుశీలమ్మ అనే మహిళ కి పోరుమామిళ్లలోని ప్రసాద్ హాస్పిటల్ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించగా పోరుమామిళ్ల గిరి నగర్ గ్రామానికి చెందిన బద్వేల్ మీడియా ప్రతినిధి వరికుంట్ల పుల్లయ్య అల్లాయన్స్ రాజశేఖర్ ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రసూల్, ప్రసాద్ లు అడిగిన వెంటనే , రక్త దానం చేసినదుకు అభినందిస్తూ రక్త దానం చేయాలనే ఉత్సాహవంతులు దయచేసి స్వచ్ఛంద సేవకులు మాలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనివ్వాలి అత్యవసర పరిస్థితిలో రక్తమందక కొట్టుమిట్టాలాడుతున్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, 9182990214 వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు రక్తదానం చేసిన జర్నలిస్ట్ వరికుంట్ల పుల్లయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్ %ఎ% హాస్పిటల్ ల్యాబ్ సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## వాలంటీర్ గా నియామక పత్రాన్ని అందించిన ఎంపీ పీ మలక్ బషీర్



కంచికచర్ల,జనవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల పరిధి లోని పెండ్యాల గ్రామంలో సచివాల యం- 1 నుండి క్లస్టర్ 17 కు వాలంటీరుగా నియమి తు లైన సిరాజ్ నిషార్ కు వాలంటీర్ నియామక పత్రా న్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మలక్ బషీర్అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మలక్ బ షీర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథ కాలను నిజమైన లబ్ధి దారులకు అందే విధంగా చూ డాలని సూచించారు. సచివాలయం ద్వారా నియ మించబడిన వాలంటీర్ లు పార్టీలు, కులాలు మతా లక తీతంగా నిజమైన లబ్ధిదా రులను గుర్తించిప్రభు త్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా చూ డాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వారిని గుర్తించి తక్షణమే వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా వా లంటీర్ చూసు కోవాలని ఎంపీపీ మలక్ బషీర్ అ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిసుబ్ర హ్మణ్యం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బద్వేల్ డివిజన్ ఆర్డిఓ ఆకులవెంకటరమణ



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మైదుకూరు శాసనసభ్యులు రఘురామి రెడ్డి బద్వేల్ డివిజన్ ఆర్డీవో ఆకుల వెంకటరమణ ప్రారంభించారు, ఈ కార్యాలయానికి గత కొంతకాలంగా మరమ్మత్తు పనులను చేపట్టారు సకాలంలో పూర్తిచేసి శుక్రవారం ఎమ్మెల్యే, ఆర్డీవో, చేతుల మీదుగా తహశీల్దార్ సువర్ణదేవి డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో వెంగమని రెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ రాజా నాయుడు, జోగయ్య, నాగిశెట్టిపల్లె సర్పంచ్ అనంతరెడ్డి నరసింహారెడ్డి, సుభాష్ చంద్ర రెడ్డి, మండల నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## 25వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసనలు

నరసాపురం, జనవరి 5 (వ్రజాపాలన ప్రతినిధి) : డిమాండ్ల పరిష్కారం కోరుతూ సిఐటియు అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్



అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా నరసాపురం మండల, పట్టణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్థానిక అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడిల పట్ల మొండి వైఖరి విడనాడి వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈనెల 5వ తేదీ లోపు అంగన్వాడీ ఉద్యోగులు విధులలో చేరమని బెదిరించడం జగన్మోహన్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, ఏ నీలిమ, కృష్ణవేణి, రాజేశ్వరి, రత్నకుమారి, శ్రీలక్ష్మి, రజిని, నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 221 మందికి నూతన పింఛన్లు పంపిణీ

గోకవరం ప్రజా పాలన జనవరి 5: గోకవరం మండలంలో జనవరి నెల నుండి 221 మంది నూతన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు



అయినట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. శుక్రవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 221 మంది లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో 10,828 లబ్ధిదారులకు పింఛన్లు ఇవ్వడం జరిగేదని, ఈ సంవత్సరం జనవరి నెల నుండి మరో 221మందికి మంది లబ్ధిదారులకు పింఛన్లు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకె.పద్మజ్యోతి,వైస్ ఎంపీపీ మడికి మైసర్ బాబు,మండల వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు, తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి నత్యనారాయణమ్మ,నరాల శెట్టి నరసయ్య,రౌతు జోగేశ్వరరావు,బత్తుల శీను, సింబోతుల శ్రీనివాస్,దొడ్డి నాగేశ్వరరావు,బత్తుల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 06, జనవరి 2024

# అంపశయ్యపై రుణాంధ్రప్రదేశ్!

ఆర్థిక క్రమశిక్షణ విషయంలో మంచి పేరున్న ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా పాతాళానికి నెట్టింది జగన్ ప్రభుత్వం. ఏ ప్రభుత్వమైనా తప్పని పరిస్థితుల్లో అప్పులు చేయడం సహజం. కానీ ఇంత బరితెగించి రాష్ట్రంపై ఘోరాతిఘోరంగా రుణభారం మోపడం బాధ్యతారాహిత్యం. వీలైనంత వరకు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లిపోవాలని కంకణం కట్టుకున్నారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. అధికారిక అప్పులను చూపిస్తూ, అనధికారిక అప్పులను దాచిపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తోంది. కాగ్‌ను సైతం తప్పుదారి పట్టిస్తోంది. ప్రభుత్వం తెచ్చిన అప్పులకు, చెబుతున్న లెక్కలకు ఎక్కడా పొంతన లేకుండా గణాంకాల గారడీ చేస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్న అప్పుల అంకెలన్నీ నిజమైతే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశానికి ఎందుకు సిద్ధపడటం లేదు? శ్వేతపత్రం ఎందుకు విడుదల చెయ్యడం లేదు? ఇలా అప్పులు చేయడం అధికరణ 293(3), అధికరణ 261లను ఉల్లంఘించడమే. ప్రభుత్వ రుణాలను పక్కనబెడితే, రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.1,70,000 కోట్ల మేరకు పెండింగ్ బిల్లులను చెల్లించాల్సి వుందని సమాచారం. ఆర్బీఐ హెచ్చరించినా, కేంద్ర ఆర్థిక శాఖ పదేపదే అప్పుల లెక్కలు అడిగినా పట్టించుకోకుండా, చిన్నమొత్తాల పొదుపు, పీఎఫ్‌లు, డిపాజిట్లు, రిజర్వు నిధుల నుంచి సైతం సొమ్ములు కాజేసే దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది. బాంబే స్టాక్ ఎక్స్‌ఛేంజ్ సైతం ఏపీ అప్పులపై అవాక్కయింది. జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు మొత్తం రూ.12 లక్షల కోట్లకు చేరినట్లు సమాచారం. ఏ రాష్ట్ర అభివృద్ధికైనా ఎంతో, కొంత అప్పులు అవసరమే. కానీ రాష్ట్ర మొత్తం నికర స్థూల ఉత్పత్తిలో జీఎస్?డీపీలో అవి 35 శాతాన్ని మించకూడదు అని ఆర్థిక నిబంధన వుంది. దాన్ని పట్టించుకోకుండా జగన్‌రెడ్డి తెచ్చిన అప్పులు 42శాతాన్ని దాటిపోయాయని కాగ్ హెచ్చరించింది. అనధికారంగా తెచ్చిన అప్పులు కూడా కలిపితే అప్పులు ఏకంగా 65శాతం దాటిపోతున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం అప్పుల భారం రూ.లక్ష కోట్లకు చేరింది. మిగిలివున్న ఆర్థిక సంవత్సరం మూడు నెలల్లో రూ.18వేల కోట్లు కావాలని రిజర్వు బ్యాంకును కోరింది జగన్ ప్రభుత్వం. ఈ విధంగా అప్పులు తేవడం ఎక్కడా ఎన్నడూ చూడలేదని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యపోతున్నారు. రాష్ట్రంలో బహిరంగ మార్కెట్ రుణం, కేంద్రం నుంచి వచ్చే రుణాలు, ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలు... ఇలా బయటకి కనిపించేవి కాగా, అసలు ఎవరికీ చెప్పకుండా ఇష్టానుసారం ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వమే గ్యారంటీలు ఇచ్చి రుణాలు తెచ్చారు. ఇదే జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని మించి తెలుగుదేశం ప్రభుత్వం అప్పులు చేస్తుందంటూ, ఈ అప్పులు ఎవరు తీర్చాలంటూ గత ప్రభుత్వంపై ఇష్టానుసారం విమర్శలు చేసింది. ఇప్పుడు జగన్‌రెడ్డి చేస్తున్న అప్పులు ఎవరు తీర్చాలి? జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అప్పుల కోసం ప్రభుత్వ గ్యారంటీలు ఇచ్చే పరిమితిని రెట్టింపు చేశారు. ఏటా ఆర్థిక సంవత్సరంలో సాధించిన పూర్తి రెవెన్యూ రాబడిలో 90 శాతం వరకు మాత్రమే గ్యారంటీల మొత్తం ఉండాలనే నిబంధన ఉండేది. కానీ జగన్ ప్రభుత్వం దానిని రెట్టింపు చేసి 180 శాతానికి పెంచింది. అప్పులు తేవడంకోసం కొత్త కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. ఆర్బీఐ నుంచి తెచ్చే వేలకోట్ల అప్పులు కాకుండా, కార్పొరేషన్లు, బ్యాంకుల నుంచి తెస్తున్న అప్పులు కూడా సరిపోవడం లేదు. విచ్చలవిడిగా అప్పులు తెస్తూ, పారదర్శకత లేని పాలనా విధానాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను బలిపీఠం పైకి నెట్టారు. నవంబర్ నెలాఖరు వరకు పన్నుల రాబడి మొత్తం రూ.79వేల కోట్లు రాగా, జగన్ ప్రభుత్వం చేసిన అప్పుల మొత్తం రూ.65వేల కోట్లు అని కాగ్ నివేదిక వెల్లడించింది. ఇందులో కార్పొరేషన్ల రుణాలు కూడా కలిపితే పన్నుల వసూళ్ల కన్నా చేసిన అప్పుల మొత్తమే ఎక్కువ ఉంటుంది. మరి ఈ రుణాలు అన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నట్లు? కొత్తగా ఒక్క సాగు నీటి ప్రాజెక్టును నిర్మించారా? కొత్తగా ఒక్క ఎకరం సాగు విస్తీర్ణం పెంచారా? కొత్తగా ఒక్క రోడ్డు వేశారా? ఒక్క హాస్పిటల్ నిర్మించారా? ఒక్క పాఠశాల, కళాశాల నిర్మించారా? ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసారా? ఇవేవీ జరగలేదు. రాజధానిని చంపేశారు. ప్రతినెలా ఉద్యోగులకు మూడో వారం వచ్చినా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. కాంట్రాక్టర్లకు, ఇతర చెల్లింపులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు లక్షన్నర కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో ఎట్లాగూ తాము అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి ఆ వచ్చే ప్రభుత్వం వడ్డీలకు, అసలు చెల్లింపులకు పరిమితమై మరే ఇతర పనులు చేపట్టే వీలు లేకుండా అప్పులు చేసి వెళ్లిపోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే రాష్ట్ర మొత్తం అప్పు రూ.12 లక్షల కోట్లకి చేరింది. రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయినా ఏపీకి మరో 0.5 శాతం రుణం పొందేందుకు కేంద్రం అనుమతి ఇవ్వడం ఆశ్చర్యం వేస్తుంది. నీటి మీటర్ల నుంచి వివిధ అంశాల వరకు ఏపీలో విద్యుత్ సంస్కరణలకు జగన్ కేంద్ర ప్రభుత్వం మీద ప్రభు భక్తిని చాటుకున్నందుకు కేంద్రం రూ.5,858కోట్ల రుణాన్ని మార్కెట్ నుంచి అదనంగా పొందేందుకు అనుమతినిచ్చింది. ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న అప్పులపై అప్రమత్తం కావాల్సిన కేంద్రం వాటికి ఇచ్ఛానుసారంగా అనుమతులు ఇస్తున్నది. 2023 24 ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల గణాంకాలను కాగ్ వెల్లడించింది. కాగ్ లెక్కలు అదుపు తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి మొత్తం రూ.22,316 కోట్ల మేర రెవెన్యూ లోటు ఉంటుందని అంచనా వేస్తే అది ఇప్పటికే అంతకు రెట్టింపు అయింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లో రెవెన్యూ లోటు రూ.50,000 వేలకోట్లకు చేరింది. 2023 24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రెవెన్యూ రాబడి నవంబరు నెలాఖరు నాటికి రూ.1,04,965 కోట్లు కాగా రెవెన్యూ ఖర్చులు ఏకంగా రూ.1,52,027 కోట్ల మేర చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రూ.2,06,224 కోట్ల రాబడి వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ ఇంతవరకు రాబడుల్లో వచ్చింది కేవలం రూ.1,04,965 కోట్లు మాత్రమే. ఈ ఏడాది గడచిన ఎనిమిది నెలల్లో అంచనాల్లో సాధించిన రాబడి మొత్తం కేవలం 51శాతం మాత్రమే. ఒక వైపు అప్పులు, రెవెన్యూ లోటు అంచనాలు దాటిపోతూ, రెవెన్యూ రాబడులు తగ్గిపోవడం చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంపశయ్య మీద ఉన్నట్లు అర్థం అవుతోంది. రాబడిని మించి చేసిన ఖర్చు అంతా అప్పు చేసి రెవెన్యూ ఖర్చులకు మళ్లించింది.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor.prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# మూఢవిశ్వాసాలు అభివృద్ధికి ఆటంకం !

మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధు లేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం- ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే-మత పిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరి కుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు-అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డివాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది! దేవుడు ఉంటే పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న రక్తపాతాన్ని, నరమేధాన్ని ఆపలేదు ఎందుకూ? తమ కుమారులు కొట్టుకుని చావడం దేవుడికి ఇష్టమా? యుద్ధం జరగడంలో గానీ శాంతి స్థాపనలో గానీ దేవుడి ప్రమేయం ఉండదని తెలుసుకోవాలి. దేవుడు లేడన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోలేనంత కాలం, తమ సమస్యలు తావే పరిష్కరించుకోవాలని తెలుసుకోలేనంత కాలం, 'మనుషుల్లో స్థాయీ భేదాలు లేవు, అందరిదీ ఒకే జాతి'- అని గ్రహించనంత కాలం-ప్రపంచంలో ఈ నరమేధం జరుగుతూనే ఉంటుంది. అందువల్ల మూఢ నమ్మకాలను పాటించే వారిని, ప్రచారం చేసే వారిని ఆయా మతాల సంబంధీకులు నిర్దాక్షిణ్యంగా తమ తమ మతాల నుండి బహిష్కరించాలి. అప్పుడు గానీ మతాల మీద ప్రజలకు నమ్మకం కలగదు. అప్పుడే అవి నిజమైన మతాలు అవుతాయి. లేదా చిల్లర మతాలుగా మిగిలిపోతాయి. ఈ పని చేయాల్సింది మన భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకోవడానికే! మరి మతాలే అంధవిశ్వాసాల్ని వ్యాప్తి చేస్తుంటే ఏం చేయాలి? తప్పదు-మతాల్నే త్యజించాలి. ఇంతకీ మతాలెందుకు ఏర్పడ్డాయి? అవి ఎవరి కోసం పని చేస్తున్నాయో వాటి అంతరార్థం ఏమిటో చూడండి. పురుషుడు పురుషుడి కోసం ఏర్పాటు చేసుకున్నదే మతం. వేర్వేరు మతాల్లో స్త్రీ పురుషులకు ఉన్న విలువ ఏ పాటిదో చూడండి. క్రైస్తవం ప్రకారం పురుషుడికి ఉన్న విలువలో స్త్రీ విలువ అరవై శాతమే-అని లివిటికస్ 27-3-7 చెపుతోంది. ఇస్లాం ప్రకారం (4-24) అంతకు ముందే వివాహమైన స్త్రీలను పురుషులు పెళ్ళి చేసుకోరాదు. బానిసలైతేనో లేక యుద్ధంలో గెలుచుకున్న వారైతేనో చేసుకోవచ్చు. హిందూ మతం ప్రకారం (తిన్న-9/93) పురుషులు 24-30 ఏళ్ళ వయసులో 8-12 ఏళ్లున్న బాలికల్ని పెళ్లి చేసుకోవాలని మనుస్మృతి చెప్తోంది. జుడాయిజం (తల్మడ్) స్త్రీ-



అనుభవిస్తూ ఆనందించాల్సిన ఒక తిత్తి (వస్తువు). జైనమతం లోని దిగంబర శాఖ ప్రకారం స్త్రీలు తమ తదుపరి జన్మలో పురుషుడిగా పుడితే గాని, నిర్వాణ స్థాయికి చేరుకోరు! మార్పులు చెందుతూ వచ్చిన ఒక బుద్ధ శాఖ ప్రకారం-పురుష భిక్షులకన్నా, స్త్రీ సన్యాసులకు నిబంధనలు ఎక్కువ! జీవితంలో విఫలమైన, పురుషులు-తర్వాతి జన్మలో స్త్రీలుగా పుడతారు. తమకు పనికొచ్చేది ఏది ఉన్నా వెంటనే దాన్ని తమ మతంలో విలీనం చేసుకోవడం బ్రాహ్మణిజానికి అలవాటు. ఇది శతాబ్దాలుగా జరుగుతూ ఉన్న విషయమే. బుద్ధుడి విగ్రహాలు మార్చి, హిందూ దేవతా విగ్రహాలుగా మార్చుకోవడం లోగడ చూశాం. ఇప్పుడు మరిన్ని కొత్త ప్రయత్నాలు జరుగు తున్నాయి. అంబేద్కర్ రెండో భార్య సవిత బ్రాహ్మణ మహిళ కావడం వల్ల, అంబేద్కర్ బ్రాహ్మణులకు ఇంటి అల్లుడు అని, ఆయనను మేము తగు రీతిలో గౌరవిం చుకుంటూనే ఉంటామని తిరుపతి బ్రాహ్మణ సంఘం నాయకులు రాఘవన్ అజరు కుమార్-ప్రమీలమ్మల ఆధ్వర్యంలో తిరు పతి పట్టణంలో తొలిసారి అంబేద్కర్ 127 వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్వార్థపరులైన కొందరు రాజకీయ నాయకులు అంబేద్కర్‌కు బ్రాహ్మణ సంఘాలకు మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని-అన్నారు. అంబేద్కర్ పై చదువుల కోసం ఆనాడు ఓ బ్రాహ్మణుడు తన ఇంటిని అమ్మి ఆయన్ను విదేశాలకు పంపారనీ.. ఆ వ్యక్తిని అంబేద్కర్ గురువుగా భావించే వారనీ అన్నారు. నిజమే కావచ్చు- కానీ, వైదిక/హిందూ-మతవాదులు, మనువాదులు చేసిన దాష్టీకం గురించి అంబేద్కర్ ఎన్నో రచనలు చేశారు. ఎన్నో ప్రసంగాలు చేశారు. చివరకు ఆయన హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. బుద్ధుణ్ణి హిందూ మతంలో కలుపుకున్నట్లు, దశావతారాల్లో ఒకడిగా చేసుకున్నట్లు-ముస్లిం అయిన సాయిబాబాను హిందూ దేవుడిగా ఆరాధిస్తున్నట్టు రేపు అంబేద్కర్‌ను కూడా దేవుణ్ణి చేసే ప్రమాదం ఉంది. మనిషిని మనిషిగా ఉండనివ్వండి రా బాబూ-మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ పొట్ట కూటి కోసం ఎందుకు మనుషుల్ని దేవుళ్లుగా చేస్తారూ? ఇక్కడ బ్రాహ్మణులను గురించి డా.బి.ఆర్.అంబేద్కర్ ఏమన్నారో చూద్దాం- "బ్రాహ్మణుడికి మతం వల్ల ఉపాధి లభిస్తుంది. కాబట్టి అతను మతం గురించే గొప్పగా మాట్లాడుతాడు. దళితులకు రాజ్యాంగం వల్ల ఉపాధి లభిస్తుంది కాబట్టి వాళ్లు రాజ్యాంగం గొప్పతనం గురించే మాట్లాడాలి. మతం గొప్పతనం గురించి కాదు-రాజ్యాంగాన్ని నమ్ముకుంటే నిన్ను చెప్రాసి నుంచి రాష్ట్రపతిని చేస్తుంది. ఒక వేళ దళితులు మతాన్ని నమ్ముకుంటే అది మళ్లీ వాళ్లను అంటరాని వాళ్లుగా- శూద్రులుగా, నిరక్షరాస్యులుగా, బానిసలుగా చేస్తుంది". మనువాదుల వల్ల, వారి కొమ్ముకాస్తున్న బహుజనుల వల్ల సమకాలీనంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. మనిషి కేంద్రంగా, రాజ్యాంగం కేంద్రంగా నిర్ణయాలు, ఆచరణలూ ఉండి ఉంటే, దేశంలో పరిస్థితి మరో రకంగా ఉండి ఉండేది. స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన గాంధీజీయే, మతం విషయంలో మనువాదులను అనుసరించాడు. జస్టిస్ మార్కండేయ ఖట్జూ గాంధీజీ గురించి చెప్పిన మాటల్లో యదార్థమెంత ఉందో విశ్లేషించుకోవాలి. ఆయన "ఈశ్వర్ అల్లా తేరే నామ్'-అంటూ మత సామరస్యానికి పాటు పడ్డారే గానీ, మతాన్ని నిరసించలేదు. వైజ్ఞానిక అవగాహన గూర్చి మాట్లాడలేదు. ఆ పని, తర్వాత కాలంలో పండిట్ నెహ్రూ చేసుకుంటూ వచ్చారు. మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధులేమిటో తెలుసుకో వడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం-ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే-మత పిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరి కుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు-అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డివాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది! మతం ఆధారంగా అధికారంలో కొనసాగుతున్న నేటి కేంద్ర ప్రభుత్వ హయాంలో దేశంలో జరుగుతున్న దురాగతాలు ఎన్నని చెప్పగలం? ఎటు చూస్తే అటు లెక్కలేనన్ని ఉన్నాయి. రైల్వే-రక్షణ దళానికి చెందిన ఒక కానిస్టేబుల్ కదులుతున్న రైల్లో ముగ్గురు ముస్లింలను కాల్చి చంపాడు. మరోచోట ఒక ముస్లిం విద్యార్థిని వరుసగా క్లాసులోని తోటి విద్యార్థులంతా చెంపపై కొట్టాలంటూ ముజఫర్‌నగర్‌లో ఒక స్కూలు టీచర్ తన విద్యార్థులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా కాషాయ మూకలు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలు చేయడం, ముస్లింలపై దాడులకు దిగడం జరుగుతున్న నేపథ్యంలో బిదూరీ విద్వేష ప్రసంగాలను కూడా చూడాల్సి ఉంది. ముస్లింలను సమూలంగా నిర్మూలించాలంటూ 'ధర్మ సంసద్'లు పిలుపునివ్వడం, గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారని లేదా గొడ్డు మాంసాన్ని తీసుకెళుతున్నారనే నెపంతో ముస్లింలను వేధించి కొట్టి చంపడ మనేది హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిత్యం జరుగుతున్న విషయం-దేశ ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలు కాపాడటమంటే ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదాన్ని యూరపు దేశాల్లో 'టెర్రరిజం' అని అంటారు. ముస్లిం దేశాల్లో 'జీహాద్' అని అంటారు. దాన్నే సమకాలీన భారత దేశంలో 'సనాతన ధర్మం' అంటారని ఈ దేశ ప్రజలు నిర్వచించుకుంటున్నారు. ప్రపంచంలో మతాల ప్రాబల్యం తగ్గుముఖంలో ఉంటే, మన దేశంలో మాత్రం అధికారంలో ఉన్న ప్రభుత్వం-'మతమే దేశభక్తి' అని చెబుతోంది. క్రిస్టియానిటీని ప్రపంచంపై బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో-ఇప్పుడు అదే క్రిస్టియానిటీ-తగ్గు ముఖం పడుతోంది! ఇంగ్లాండ్‌లో క్రిస్టియన్ల సంఖ్య అరవై శాతం నుండి నలభై ఆరు శాతానికి పడిపోయింది. అలాగే ఏ మతాన్నీ పాటించని వారి సంఖ్య 26 నుండి 38 శాతానికి పెరిగింది. మరో దశాబ్దం నాటికి ఆ మతం మైనార్టీ స్థాయికి వచ్చినా ఆశ్చర్యపోనక్కర లేదు. అయితే మత ప్రాతిపదికన సామాజిక శత్రుత్వాలు పెరిగిపోయిన దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉంది. భారత దేశం 9.4, నైజీరియా 8.5, ఆఫ్ఘనిస్తాన్ 8, ఇజ్రాయిల్ 8, మాలి 7.9, పాకిస్తాన్ 7.5, ఈజిప్టు, లిబియా, సిరియా7.4. ఇందులో తక్కువ స్కోరు ఉంటే అక్కడ సుహృద్భావ వాతావరణం బావుందని అర్థం! అందువల్ల మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే వారిని, మూఢ విశ్వాసాలు ప్రచారం చేసే వారిని తక్షణం బహిష్కరించాలి.

# ఇరాన్ పేలుళ్లు దేనికి సంకేతం...



హమాస్ సాయుధుల ఏరివేత అంటూ ప్రారంభించిన దాడుల్లో ఇరవై రెండు వేలకు పైగా సామాన్య పాలస్తీనియన్లు మరణించటం తప్ప జరిగిందేమీ లేదు. కొన్ని నెలల పాటు దాడులు కొనసాగిస్తామని చెప్పటం గాజాలో విఫలమైనట్లు అంగీకరించటమే. అందువల్లనే ఉగ్రవాద చర్యల ద్వారా హత్యలకు తెరలేపి రెచ్చగొట్టేందుకు పూనుకున్నట్లు స్పష్టమైంది. బుధవారం నాడు ఇరాన్‌లో పేలుళ్లతో 103 మందిని చంపటం, 211 మందిని గాయపర్చటం, అంతకు ముందు లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలో హమాస్ సీనియర్ నేత సాలేఅల్ అరౌరీని చంపటం వాటిలో భాగమే. పశ్చిమాసియాలో గత రెండు మూడు రోజుల్లో జరిగిన పరిణామాల పర్యవసానాల గురించి ఆందోళన కలుగుతోంది. గాజాలో ఇజ్రాయిల్ ప్రారంభించిన జాతి హననం మూడవ నెలలో ప్రవేశిస్తున్నది. హమాస్ సాయుధుల ఏరివేత అంటూ ప్రారంభించిన దాడుల్లో ఇరవై రెండు వేలకు పైగా సామాన్య పాలస్తీనియన్లు మరణించటం తప్ప జరిగిందేమీ లేదు. కొన్ని నెలల పాటు దాడులు కొనసాగిస్తామని చెప్పటం గాజాలో విఫలమైనట్లు అంగీకరించటమే. అందువల్లనే ఉగ్రవాద చర్యల ద్వారా హత్యలకు తెరలేపి రెచ్చగొట్టేందుకు పూనుకున్నట్లు స్పష్టమైంది. బుధవారం నాడు ఇరాన్‌లో పేలుళ్లతో 103 మందిని చంపటం, 211 మందిని గాయపర్చటం, అంతకు ముందు లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలో హమాస్ సీనియర్ నేత సాలే అల్ అరౌరీని చంపటం వాటిలో భాగమే. గాజా నుంచి మిలిటరీని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించి ప్రపంచ దృష్టిని మళ్లించి అక్కడ దాడుల తీవ్రతను పెంచటం, ఉగ్రవాద చర్యలకు పాల్పడటం అమెరికా, ఇజ్రాయిల్ వాటి మిత్రదేశాల పథకం తప్ప మరొకటి కాదు. దీనికి ప్రతీకార చర్యలు జరిగితే ఆ పేరుతో మంటను మరింత రాజేయటం, మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధాన్ని ప్రారంభించేందుకే ఇదంతా అన్నది స్పష్టం. వివిధ విశ్లేషణల పూర్వరంగంలో ఇవి ఎటు దారితీసేదీ అప్పుడే చెప్పలేము. 2020 జనవరి మూడున బాగ్దాద్ పర్యటనలో ఉన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ జనరల్ ఖాసిం సులేమానిని డ్రోన్ దాడితో అమెరికన్లు హత్యచేశారు. నాలుగవ వర్ధంతి సందర్భంగా బుధవారంనాడు కెర్మాన్ పట్టణంలోని సులేమాని సమాధి సమీపంలో రెండు బాంబు పేలుళ్లు జరిపి అనేక మందిని బలిగొన్నారు. ఎర్ర సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలకు పోటీగా ఇరాన్ నౌక లంగరు వేయటంతో ప్రతీకారంగానే ఈ దాడి జరిగిందన్నది స్పష్టం. బాధ్యత తమదే అని ఇంతవరకు ఏ సంస్థా ప్రకటించనప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ హంతక దళాల పనే అన్నది వేరే చెప్పనవసరం లేదు. తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించింది. మంగళవారం నాడు లెబనాన్ రాజధాని బీరుట్ శివారు పట్టణమైన ధివేలో హమాస్ అగ్రనేతలలో ఒకడైన అరౌరీ కార్యాలయాన్ని పేల్చివేసి హత్య చేశారు. మరుసటి రోజు ఇజ్రాయిల్ మొసాద్ (అమెరికా సిఐఏ వంటిది) అధిపతి డేవిడ్ బారెనె హమాస్ నేతలు ఎక్కడ ఉన్నా వారిని మట్టు పెడతామని బుధవారం నాడు ప్రకటించటానికి అర్ధం తామే అరౌరీని చంపేసినట్లు చెప్పటమే. అదే రోజు లెబనాన్ లోని హిజబుల్లా కేంద్రాల పై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో తొమ్మిది మంది మరణించారు. హమాస్‌ను అణచివేయలేకపోవటం, వారి దగ్గర బందీలుగా ఉన్న తమ వారిని విడిపించుకోలేకపోయామన్న అసహనం, జనంలో పెరుగుతున్న అసంతృప్తి, దిగజారుతున్న ఆర్థిక స్థితి యూదు దురహంకారులకు మింగుడు పడటం లేదు.

# ఉధృతమవుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



భీమవరం, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ డిమాండ్ల పరిష్కారం కొరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె తీవ్రతరం అవుతుంది. తమ న్యాయ బద్ధమైన సమస్యలు పరిష్కరించకపోగా కార్మికులను రెచ్చగొట్టే విధంగా తమకు పోటీగా కార్మికులను తీసుకు రావడాన్ని సిఐటియు, ఏఐసిటియు నాయకత్వం తీవ్రంగా వ్యతిరేకించాయి. శుక్రవారం పట్టణంలోని ఏడు డివిజన్లలో కార్మికులు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్ళలోసమ్మె ఎందుకు చేపట్టామో ప్రజలకు తెలియ జేశారు. తమ స్ధానంలో పనికి వచ్చిన పోటీ కార్మికులను వెళ్లి పోవల్సిందిగా వారు కోరారు. ఇకపై తమపనుల స్ధానంలో పనికి పోటీగా వస్తే ఊరుకోమని వారు హెచ్చ రించారు. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ పనిముట్లు వదిలివేసి పోటీ కార్మికులు వెళ్లిపోయారు. శుక్రవారం నాటికి మున్సిపల్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె 11వ రోజు కొనసాగుతుంది. భీమవరం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా మున్సిపల్ సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. శుక్రవారం నిర్వహించిన బైక్ ర్యాలీ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి వాసుదేవరావు మాట్లాడుతూ అధికారుల ద్వారా సమ్మె విచ్చిన్నం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అయితే కార్మికులు పోటీ చర్యలను ఐక్యంగా తిప్పికొడతారన్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేయాలని కార్మికులపై నిర్భంధం, అణచివేతల చర్యలను సమాజం అంగీకరించదని అన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ సెక్షనులో ప్రధానంగా వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ కార్మికులు, చెత్త టాక్టర్లపై పనిచేస్తున్న డ్రైవర్లు, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భీమవరం మున్సిపాలిటీకి అధిక ఆదాయం వస్తున్నా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడంలేదని కనీసం పనిముట్లు, యూనిఫారం ఇవ్వటం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన కోర్కెలు శాంతియుతంగా పరిష్కారం చేయాలని లేనిపక్షంలో అత్యవసర సేవలు కూడా నిలుపుదల చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జి నాని, నీలాపు రాజు, బంగారు వరలక్ష్మి, నీలాపు విశ్వ నాథం, నిమ్మకాయల ధనలక్ష్మి, ధనాల చినపెద్ధిరాజు, బంగారు ఏసేపు, మాడుగుల లక్ష్మిపద్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరులో జరగబోయే బహిరంగ సభను విజయ వంతం చేయండి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి చంద్రబా బు నాయుడు తలపెట్టిన తిరువూరు భారీ బహిరంగ సభకు నందిగామ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున తెలు గుదేశం పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు అభి మానులు తరలి వెళ్లాలని దానికి సన్నాహ సభను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజా మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు,నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రా వులు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ సుదీర్ఘ అనుభవం కలిగిన పా ర్టీ అని క్రమశిక్షణ కలిగినటువంటి ఏకైక పార్టీ అనిఆది వారం నాడు తిరువూరులో జరగనున్న నారా చంద్ర బాబునాయుడు భారీ బహిరంగ సభను జయప్రదం చేయడంలో అందరం భాగస్వాములు అవు దామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామానికి నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ కా ర్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులునాయకులు త దితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ క్యాంటీన్. అందరి క్యాంటీన్: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్





నందిగామ జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో దళిత చైతన్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన అంబేద్కర్ ఉచిత క్యాంటీన్ ను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించి పలువురు పేదలకు అన్నదానాన్ని గా వించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత క్యాంటీన్ ఏర్పాటుచేసిన సజ్జన్ రావు కి పెస రమల్లి శేఖర రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతిరోజు పే దలకు భోజనం అందించడానికి.. అంబేద్కర్ క్యాంటీ న్ కు నా వంతు సహాయ సహకారాలు అందిస్తాన న్నారురాజ్యాంగ నిర్మాణం ద్వారా బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నిలిపిన మహనీయుడు అంబేద్కర్.. ప్రతి ఒక్కరికి సమాన విలువలు ఉండా లనే ఆకాంక్షతో సమానత్వపు హక్కు సాధనకు కృషి చేసిన మానవతావాది అంబేద్కర్ అన్నారుఆకలితో వచ్చే పేదవాళ్లకు గౌరవంగా భోజనం అందించండి పుట్టినరోజులు, దశదినకర్మల జ్ఞాపకార్థం పెట్టే.పార్టీ ల పేరుతో పెట్టే భోజనాల మాదిరి కాకుండా కుల, వర్ణ వివక్షను రూపుమాపే అంబేద్కర్ ఆశయాలతో క్యాం టీన్ నడపాలన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో అసమానతలను రూపుమాపేలా జగన్ పాలన: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధిమండ లం లోని ''చెవిటికల్లు'' గ్రామంలో గడపగడపకు -మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ప థకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని గత ప్ర భుత్వాల హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని చెప్పారు. ప్రజలకు నిరంతరం మంచి చేయాలని తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని.. పారదర్శక పాలన అందించడంతో పాటు నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నా రని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి ప్రవేశపెట్టారని కొనియాడారు. పథకాల అ మల్లో పక్షపాత వైఖరి చూపకుండా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని తెలిపారు. ని రుపేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. పేదల మనసెరిగి పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జ గన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరా రు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికా రులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దు: ప్రభుత్వ విప్ గ్రంధి



వీరవాసరం, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :చంద్రబాబు మరో రావణాసురుడు లాంటివాడని అతని మాటలను నమ్మి ప్రజలు మరోసారి మోస పోవద్ద నిరాజకీయాల్లో విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి మాత్రమే సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నూతన పెన్షన్ల పెంపు కార్యక్రమం శుక్రవారం వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 250 చొప్పున పెంచుకుంటూ మూడు వేలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. చంద్రబాబు పాలనలో 65 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తామని నిబంధనలు పెట్టారని కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు కాబట్టి 65 సంవత్సరాల వయోపరిమితిని 60 సంవత్సరాలకు కుదించి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులు ఎప్పుడు దరఖాస్తులు చేసుకున్న వెంటనే పరిశీలన అనంతరం వారికి కొత్తగా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీరవాసరం మండలంలో నూతనంగా 171 పెన్షన్ మంజూరయ్యాయని తెలిపారు. మండలం మొత్తం మీద 8 వేల 860 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని జగనన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరూ దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జ్యోతి. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి నాగ దుర్గా మల్లేశ్వరరావు, వీరవాసరం గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మానుకొండ ప్రదీప్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్, గొలగాని సత్యనారాయణ గూడూరి ఓంకార్, కడలి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :రైతుల మేలు కోసంమే ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను నిర్మించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్.జిఈఎస్ నిధులు రూ 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి రైతన్నను నడిపించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,778, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని పండగ లా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్చిందని ఆయన అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఆర్.బి.కే లు కనిపిస్తున్నాయని ఈ క్రాఫ్ట్ ద్వారా ప్రతి ఎకరాను నమోదు చేస్తున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగి నప్పుడు గతంలో ఎన్నడూ లేని విధంగా ఏసీజన్లో పంట నష్టం జరిగితే ఆ సీజనులో పంట ముగియకముందే నష్ట పరిహారం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. రైతులకు భరోసా కేంద్రాల నుండి వ్యవసాయ సేవలు శిక్షణా తరగతులు కాల్ సెంటర్ ద్వారా రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజ్ఞాన కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు పని చేస్తాయని ఆయన అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు, ఆర్బిఐ కేల్ ద్వారా పొందవచ్చును అన్నారు. రొయ్యలు చెరువుకు సంబంధించి పరీక్షలు చేయించుటకు ల్యాబ్లు భూసార పరీక్షలు చేయుటకు రైతు భరోసా కేంద్రం పెట్టడం జరుగుతుందని అన్నారులో తీసుకురావడం జరుగుతుంది అన్నారు ఉ ంటుందన్నారు. అధికారంలోకి రాగానే రైతు భరోసా పథకం తీసుకురావడం జరిగిందని ఈ పథకం ద్వారా 49 లక్షల రైతు కుటుంబాలకు 10 వేల కోట్లు అందించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, గ్రామ సర్పంచ్ శ్రీ హర్షిత జ్యోతి ప్రసాదరాజు, ఎంపీటీసీ మంతెన సూర్యనారాయణ రాజు, ప్రజా ప్రతినిధులు నడింపల్లి సుబ్బరాజు, తోటకూర కృష్ణంరాజు, తోటకూర శివాజీ రాజు, ఏడి ఈద అనిల్ కుమారి, ఏవో అబ్దుల్ రహీం, ఎంపీడీవో బాబ్జిరాజు, పంచాయతీరాజ్ ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు.























కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# విజయనగరంలో తమ్ముళ్ల పోటీ సీటు నీదా...నాదా

విజయనగరం, జనవరి 5, : విజయనగరం జిల్లా తెలుగుదేశం రాజకీయం బంగ్లా నీడలోనే నడిచేది. అటువంటి చోట తొలిసారి ధిక్కార స్వరం ప్రతిధ్వనించింది. ధ్వనించడవే కాదు అశోక్ నాయకత్వాన్ని బహిరంగంగా సవాలై నిలిచింది. అక్కడకే పరిమితం కాలేదు. బస్తీమే సవాల్ అన్నట్లు సమీపంలోనే మరో కార్యాలయం కూడా తెరుచుకుంది. వీటన్నింటి రీత్యా ఎన్నడూ లేనంతగా టి.డి.పి. బలహీనంగా కనిపించడం అనివార్యమయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికలలో టి.డి.పి. ఉనికే ప్రశ్నార్ధకంగా మారిపోయింది. ఈ పరిణామాలు అన్నింటి వలనే టి.డి.పి.లో అభ్యర్థి ఎవరు అన్న అంశం తెరమీదకి వచ్చేటట్లు చేసింది. అందరూ చర్చించుకునే అవకాశాన్ని కల్పించింది. ఒక పక్క విజయనగరం పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేగా అశోక్ గజపతిరాజు నిలుస్తారని పార్టీ శ్రేణులు నమ్ముతున్నారు. ఇంకో పక్క బి.సి. కార్డుతో మీసాల గీత టిక్కెట్ కోసం పోటీలో నిలిచారు. ఇలా ముగ్గురు టి.డి.పి. చిత్రంలో రక్తికట్టిస్తున్నారు. ఇంతకూ అభ్యర్థి ఎవరు అన్నది మాత్రం ప్రస్తుతానికి ఓ ప్రశ్నే!? అధితి గజపతిరాజు భవిష్యత్ కి గ్యారంటీలో భాగంగా ఇంటింటి ప్రచారంలో షాక్ ఇచ్చే ప్రకటన చేశారు. అశోక్ గజపతిరాజు కు మార్తె అధితి గజపతిరాజు విజయనగరం అభ్యర్థి అని మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ప్రసాదుల కనక మహాలక్ష్మి తమ వార్డు పరిధిలో ఓ అవ్వకి పరిచయం చేశారు. ఆ క్రమంలోనే "ఎమ్మెల్యేగా నేనే పోటీచేస్తున్నా" అని ఆమె పరిచయం చేసుకు




న్నారు. పరిచయం చేసుకోవడమే కాదు. గడిచిన నెల రోజులుగా రాజకీయంగా ఆమె యాక్టివేట్ అయ్యారు. పార్టీ కార్యక్రమంలోనే కాదు. ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళనల్లో కూడా భాగస్థులవుతున్నారు. పార్టీసమావేశాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారు. కొద్దికాలం విరా మం తరువాత ఆమె క్రియా శీలకంగా మారారు. దీంతో ఆమె ప్రకటించుకున్న విధంగా తానే అభ్యర్థి అన్న సంకేతాలను ఇచ్చారు. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నారు.సరిగ్గా ఈ ప్రకటనే ఇప్పుడు విజయనగరంలో సంచలనంగా మారింది. రేపటి ఎన్నికలలో ఎవరిని టిక్కెట్ వరిస్తుందో ఎవరూ చెప్పుకోలేని అయోమయ పరిస్థితి. అలాంటి స్థితిలో అధితి గజపతిరాజు చేసిన ప్రకటన రాజకీయంగా హె?రెత్తిస్తోంది. ఇన్ చార్జ్ లుగా కొనసాగుతున్న వారిలో అవసరమైతే కొంత మందిని మార్చుతామని చంద్రబాబు గతంలో ఇచ్చిన సంకేతాలు ఉండనే ఉన్నాయి. ఏ చోట అభ్యర్థి ఎవరో కనీస స్థాయిలో కూడా లీకులకు తావులేని పరిస్థితి కొనసాగుతోంది. దీనికి ప్రధాన కారణం పొత్తు రాజకీయాలే అన్నది సుస్పష్టం. పొత్తులు ఇంకా పొడవకముందే, సీట్లు సర్దుబాటు కాకముందే తనకి తానుగా తానే ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నానని చెప్పడం వైరల్ గా మారడం సహజం. అధిష్టానం నుంచి గానీ, అశోక్ గజపతిరాజు నుంచి గానీ ఎటువంటి ప్రకటనా ఇప్పటికైతే వెలువడలేదు. కాని, పార్టీ ఇన్ చార్జ్ గా ఉన్న అధితి స్వయం ప్రకటన అనేక ఆలోచనలకి, విశ్లేషణలకు తావిచ్చింది. ఇప్పటికీ తావిస్తూనే ఉంది. వాస్తవానికి ఆమెనే ఎన్నికల బరిలో నిలపాలని పార్టీ నిర్ణయించుకుందా? లేక మరొకగొంతకు తావు లేకుండా నిరోధించే వ్యూహమా ? అన్నది ప్రస్తుతానికి ఊహాగానంగానే ఉంది. మొన్నటి ఎన్నికలలో అధితి గజపతిరాజు, అశోక్ గజతిరాజు ఓటమి పాలుకావడంతో బంగ్లాలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కొంత మందిని దూరం పెట్టారు. అధితి నాయకత్వం ఇష్టం లేని వారు మీసాల గీతకి అండగా నిలిచారు. ఆమెతో నడుస్తున్నారు. ఆమె ప్రత్యేకంగా కార్యాలయం తెరిచారు. దీంతో మీసాల గీత తెరిచిన కార్యాలయంలో హడావిడి మొదలయ్యింది. ఈ క్రమంలోనే బి.సి. నినాదం పార్టీలో చాపకింద నీటిలా నడిపేందుకు పావులు కదిలాయి. అస్వస్థత నుంచి తేరుకున్న అశోక్ గజపతిరాజు పార్టీని చక్కదిద్దే చర్యలు చేపట్టారు. ప్రధాన సామాజిక వర్గాలకు పార్టీ కమిటీలకు సారధుల్ని చేశారు. ఆ మేరకు గీతకి చెక్ చెప్పారు. పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగించారు. అశోక్ గజపతి రాజే స్వయంగా వ్యవహారా లను నడుపుతున్నారు. అయిన ప్పటికీ ప్రస్తుతం పరిస్థితుల్లో అసెం బ్లీ బరిలో అశోక్ గజపతిరాజు నిలుస్తారన్న ప్రచారం సాగిం ది.అయినా, మీసాల గీత వర్గం మాత్రం పునరాలోచన చేయలేదు. కార్యాలయ తలుపులు మూయ లేదు. బి.సి. సమావేశాలలోనూ, అధిష్టానానికి అందుబాటులోనూ ఉంటూ వస్తున్నారు. మొన్నటి చంద్రబాబు అరెస్టుకి వ్యతిరేకంగా వేరే వర్గంగా ప్రజల్లోకి వెళ్లారు. మీడియా సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు.ఇటువంటి వాతావరణంలో అసెంబ్లీ బరిలో తానే నిలుస్తున్నట్లుఅధితి గజపతిరాజు తేల్చేశారు. ప్రకటించడమే కాదు పూర్తి స్థాయిలో క్రియాశీలంగా మారారు. ప్రజాందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీ సమావేశాలలో ముందు భాగాన కనిపిస్తున్నారు. మరో ఆలోచనలకి, మరో వాదనలకీ తావు లేకుండా చేశారు. చూసిన వారికి అభ్యర్థి ఆమెనేమో అనిపించేంతగా పరిస్థితి మొత్తాన్ని మార్చేశారు. ఇప్పుడిదే చర్చనీయాంశంగా మారింది. నిజంగానే ఆమె బరిలో నిలుస్తున్నారా? లేక బయట జరుగుతున్న చర్చలకు ఫుల్ స్టాప్ పెట్టాలని వ్యూహం పన్నారా ? అన్నది తేలాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో బంగ్లాకూ, గీత కార్యాల యానికి మధ్య అటూ, ఇటూ నడిచే వారి అధికమ వుతున్నారు. అటువంటి ఊగిస లాటలకి తావులేకుండా చేయాలని అధితి వచ్చినట్లు ఆమె ప్రకటన చెప్పకనే చెబుతోంది. ఒక అడుగు ఇటు, మరో అడుగు అటు వేస్తున్న నాయకులకు ఎటో తేల్చుకోవాలని చెప్పినట్లుగానూ అర్ధమవుతుంది. దీంతో బంగ్లాలో ఇప్పటికే మసులు తున్న వారికీ, గీత ఆవరణంలో ఉన్న వారికి ఒక క్లారిటీ ఇచ్చినట్లు అయ్యింది. అదే నిజమైతే విజయనగరంలో రాజకీయం ఎలా ఉంటుందో?!

# కర్నూలు ఫ్యాన్ లో ముసలం

కర్నూలు, జనవరి 5, :ఏపీలో ఎన్నికల హడావిడి మొదలైంది. అన్ని పార్టీలు అప్పుడే వివిధ రకాల కార్యక్రమాలతో ప్రచార యుద్ధంలోకి దిగాయి. గెలుపు మాదంటే మాదంటూ అన్ని సవాళ్లు విసురుతున్నాయి. గతంలో లాగా కాకుండా ఈసారి ఎన్నికలు హోరాహోరిగా ఉండనున్నాయి. వై నాట్ 175 అంటోన్న అధికార పార్టీ వైసీపీ ఇప్పటికే వ్యూహాలతో ముందుకువెళ్తోంది. ఇందులో భాగంగానే పనితీరు బాగోలేని ఎమ్మెల్యేలను, ఇంచార్జీలను తప్పించి కొత్త అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా ప్రకటిస్తుంది. అయితే, ప్రస్తుత ఎమ్మెల్యేలు కొందరూ తమకు సీట్లు కేటాయించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ రాజీనామా చేశారు. ఇదిలా ఉండగా కర్నూలు ఎమ్మిగనూరు వైసీపీలో అసమ్మతి పెరుగుపోతోంది. మచాని వెంకటేష్ ను నియోజకవర్గ ఇంచార్జిగా అధిష్టానం ప్రకటించడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి వర్గం. ఈ క్రమంలో ఎమ్మిగనూరులో వైసీపీ ముఖ్య నాయకులు భేటి అయ్యారు. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల ఎంపీపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు హాజరైయ్యారుఎమ్మెల్యే సీటు చెన్నకేశవ రెడ్డి కుటుంబానికే టికెట్ కేటాయించాలి డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు లో ఎలాంటి బీసీ నినాదం లేదని కేవలం డబ్బులు ఇచ్చి తప్పుడు సర్వే రిపోర్ట్ పంపించారని విమర్శలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు టికెట్ చెన్నకేశవ రెడ్డికి కాకుంటే పార్టీ జెండా మోసిన వారికైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ విషయాలపై అధిష్టానం స్పందిస్తుందా? లేదా అనేది చూడాలి. కాగా, గతంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నా కేశవ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తననే ప్రకటించాలని కోరారు. మరి టికెట్ కేటాయించకపోవడంతో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ఏం చేయనున్నారనేది ఆసక్తికరంగా మారిందిఇదిలా ఉంటే.. అధికార పార్టీ వైసీపీలో టికెట్ల పంచాయితీ తారా స్థాయికి చేరింది. పలు సీట్లలో సిట్టింగ్ లను మార్చి వేరే వారిని సమన్వయకర్తలుగా నియమించడంతో టికెట్ దక్కని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ పార్టీకి రాజీనామ చేశారు. ఇదే అదనుగా పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ లపై స్థానిక నేతలు. ఆశావహులు అసంతృప్తి గళం వినిపిస్తున్నారు.

## ఆటో డ్రైవర్ల ర్యాలీ

విశాఖ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి జీవో ఇస్తామని ప్రభుత్వం తెలియజేయడంతో గాజువాక నియోజకవర్గంలో ఆటోలను నిలిపివేశారు. గాజువాక నియోజకవర్గం పరిధిలో 86 ఆటో యూనియన్లు శాంతియుత ర్యాలీలో పాల్గొంటున్నారు. ర్యాలీ అనంతరం కలెక్టర్కు వినత పత్రం అందజేసారు.

# పారిశుద్ధ్య కార్మికులు నిరసన బాట

గుంటూరు. జనవరి 5, :తమ సమస్యల పరిష్కారం కోసం పారిశుద్ధ్య కార్మికులు గత కొంతకాలంగా ఆందోళన బాట పట్టారు. చెత్త ఎత్తకుండా విధులను బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. గుంటూరు జిల్లాలోని పొన్నూరు మున్సిపాలిటీలో, పల్నాడు జిల్లాలోని నర్సరావుపేటలో ఈ ఆందోళన ఉధృతరూపం దాల్చింది. చెత్త పేరుకుపోతుండటంతో పట్టణాల్లో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. చెత్త ఎత్తేందుకు ఇతర కార్మికులను పనిలోకి తీసుకొస్తున్నారు. దీంతో ఇప్పటికే ఆందోళన బాట పట్టిన కార్మికుల చెత్త తరలించే వాహనాలను అడ్డుకుంటున్నారు. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో ఘర్షణ వాతావరణం నివారించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి రంగంలోకి దిగారు.పట్టణంలో టెంపరరీ కార్మికులతో కలిసి చెత్త ఎత్తుతున్నారు. మరి కొన్ని చోట్లు రోడ్లపై ఉన్న చెత్తను ఊడుస్తున్నారు. అంతేకాకుండా బ్లీచింగ్ చల్లడం, కార్మికులతో కలిసి డస్ట్ బిన్నులను డంపింగ్ యార్డ్?కు తరలించడం చేస్తున్నారు. రెండు రోజుల నుండి ఉదయాన్నే రోడ్లపై ప్రత్యక్షమవుతూ టెంపరరీ కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఎమ్మెల్యేనే నేరుగా రంగంలోకి దిగడంతో మున్సిపల్ కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రాక్టర్లను అడ్డుకోవడం, టెంపరరీ కార్మికుల విధులను అడ్డుతగిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించడంతో మున్సిపల్ కార్మికులు మరింతగా భయపడుతున్నారు.ఇది ఇలా ఉండగా ఎమ్మెల్యే చెత్తను రోడ్లపై వేయవద్దంటూ నేరుగా ప్రజలకే విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె విరమించేవరకూ ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలంటున్నారు. టెంపరరీ కార్మికులకు పట్టణ వాసులు సహకరిస్తే అంటురోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే నేరుగా రంగంలోకి దిగడంతో పట్టణ వాసులు కూడా తమవంతుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# పొత్తులపై రాని క్లారిటీ..!

విజయవాడ, జనవరి 5, :టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరుతుందా? ఏపీ వ్యవహారాలపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెట్టిందా.. ? పొత్తులపై అభిప్రాయాలను తెలుసుకునేందుకే తరుణ్‌చుగ్ వచ్చారా?. ఇవాళ్టి పదాధికారుల సమావేశంలో ఏం జరగబోతుంది.? ఇలాంటి ప్రశ్నలతో .. ఏపీలో రాజకీయం వేడెక్కింది. గెలుపే అజెండాగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇదే తరుణంలో ఏపీ బీజేపీ కూడా దూకుడు పెంచింది. విజయవాడ కేంద్రంగా బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి నేతృత్వంలో పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11అంశాలతో ఏపీ బీజేపీ రాజకీయ తీర్మానం చేసింది. 10 తీర్మానాలు వైసీపీ వైసీపీ వైఫల్యాలపై చేస్తే.. ఒక తీర్మానం మాత్రం జనసేన మిత్రపక్షమని పేర్కొన్నారు. ఈ రాజకీయ తీర్మానాన్ని ఏపీ బీజేపీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏపీలో వైసీపీ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి. వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా చెప్పుకొని ప్రభుత్వం పబ్బం గడుపుతోందని మండిపడ్డారు పురందేశ్వరి.మరోవైపు తీర్మానాల్లో టీడీపీతో పొత్తు అంశాన్ని ప్రస్తావించలేదు. టీడీపీతో పొత్తు అంశాన్ని పార్టీ మైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పార్టీ ముఖ్య నేతలు సూచించారు. మొత్తంగా ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో పార్టీ శ్రేణుల్లో ఉన్న పొత్తుల డైలమాను తేల్చేసే దిశగా కసరత్తు చేస్తోంది బీజేపీ. టీడీపీ, జనసేన పార్టీలు ఇప్పటికే కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో ఈ కూటమిలో బీజేపీ చేరుతుందా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది పొత్తులపై నేతల అభిప్రాయాలను తరుణ్ చుగ్‌కు ఏపీ బీజేపీ ముఖ్యనేతలు వివరించనున్నారు. నేతల అభిప్రాయాలను విడివిడిగా తెలుసుకొని కేంద్ర పెద్దలకు ఫైనల్ అవుట్‌పుట్ ఇస్తారని తెలుస్తుంది. షో ఇవాళ్టి పధాదికారుల భేటీలో పొత్తులపై స్పష్టత వచ్చే ఛాన్స్ లేకపోలేదంటున్నారు బీజేపీశ్రేణులు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్నికల వెళ్తాయన్న చర్చల నేపథ్యంలో పొత్తులపై చర్చించి.. బీజేపీ నేతలు ఢిల్లీకి రిపోర్ట్ ఇవ్వబోతున్నారు. రాష్ట్ర నేతల అభిప్రాయం మేరకు హైకమాండ్ స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది.

# అదాయపు పన్నుచెల్లింపుకోసం టిపి హబ్ ను వినియోగించుకోవాలి

విశాఖపట్నం :ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తు న్న టాక్స్ పేయర్స్ హబ్ ను ప్రతి ఒక్క రు స్వచ్ఛందంగా వినియోగించుకోవా లని విశాఖలో ఇన్కమ్ టాక్స్ అధికా రులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో అధికారులు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు టాక్స్ పేయర్స్ కోసం విశాఖ బీచ్ రోడ్ లోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసే హబ్ను వినియో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మాన్ని ఆరవ తేదీన టిపిఎస్ అడ్మిన్ అర్చన చౌదరి, ఏపీ అండ్ టి ఎస్ మెటాలి మధుస్మిత, ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ కే మహా పత్రం చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు.ఈ అవకాశాన్ని టాక్స్ పేయర్స్ స్వచ్ఛం దంగా వినియోగించుకోవాలని కోరారు.

# ఖర్గేకు పరీక్షా కాలమే...

వారసత్వ రాజకీయాలు అనే చర్చ వస్తే ముందుగా కాంగ్రెస్ పార్టీనే ప్రస్తావిస్తారంతా. అంతగా ఆ పార్టీ గురించి ఆ అభిప్రాయం అందరిలోనూ నాటుకుపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ప్రచారాన్ని గట్టిగానే చేసింది. ఎన్నికల సమయంలో ప్రతిసారీ ఈ అస్త్రాన్నే ప్రయోగిస్తూ ఉంటుంది. తమ స్వార్ధ రాజకీయాల కోసం దేశ భద్రతను పణంగా పెట్టారంటూ తీవ్రంగానే మండి పడుతుంది. ఈ మరకను పోగొట్టుకునేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాల్లో ఒకటి..అధ్యక్ష పదవిని గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తికి కాకుండా వేరే వ్యక్తికి అప్పగించడం. దళిత నేత, పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న మల్లికార్జున్ ఖర్గేని ఎన్నుకుంది. దాదాపు ఏడాదిగా ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెనకబడిన వర్గానికి చెందిన ఓ కీలక నేతకు పార్టీ పగ్గాలు అప్పగించి తమ పార్టీ సిద్ధాంతం మారిపోయిందనే సంకేతాలిచ్చింది కాంగ్రెస్. "ఖర్గే కీలుబొమ్మ మాత్రమే" అని బీజేపీ విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీని సంప్రదించకుండా ఆయన ఏ నిర్ణయం తీసుకోకపోవచ్చు. కానీ...ఇప్పటి వరకూ హైకమాండ్‌తో విభేదాలు మాత్రం లేవు. విధేయుడిగా ఉంటూనే సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టో తయారు చేయడం నుంచి ప్రచారం వరకూ ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. పార్టీని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల సంగతి ఎలా ఉన్నా గతంతో పోల్చుకుంటే కొంతలో కొంతైనా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని పార్టీ వర్గాలు చాలా ధీమాగా చెబుతున్నాయి. అయితే...ఈ మధ్య జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్‌ని డీలా పడేశాయి. మూడు రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలోకి వచ్చింది. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉన్నా రాజస్థాన్‌లో అంతర్గత కలహాలు కాంగ్రెస్‌ని బాగా దెబ్బ తీశాయి. "కాంగ్రెస్ అంటే ఇంతే" అనే మచ్చ తెచ్చి పెట్టాయి.



ఇప్పుడిదే అంశంపై ఫోకస్ పెట్టారు మల్లికార్జున్ ఖర్గే. అందుకు కారణం మరి కొద్ది నెలల్లోనే లోక్‌సభ ఎన్నికలు జరగనుండడం. జరిగిందేదో జరిగింది..ఇక జరగాల్సింది చూడండి అని పార్టీ నేతలకు హితోపదేశం చేస్తున్నారు ఖర్గే. ఈ ఎన్నికలకు మిగిలింది మూడు నెలలే. అందుకే ఇప్పటి నుంచే కార్యకర్తల్ని సిద్ధం చేసి ప్రచారాన్ని మొదలు పెట్టాలన్న దూకుడుతో ఉన్నారు. అందుకే "మీలో మీరు గొడవ పడడం ఆపేసి పార్టీ కోసం పని చేయండి" అని సున్నితంగానే మందలించారు ఖర్గే. కానీ ఇది ఎంత వరకూ పాటిస్తారన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఓ రకంగా చెప్పాలంటే రానున్న లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కే కాదు...ఖర్గేకి కూడా లిట్మస్ టెస్ట్ లాంటివే. అధ్యక్ష పదవి వచ్చిన తరవాత తొలిసారి సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలోనే హైకమాండ్ ఖర్గేపై చాలా అంచనాలే పెట్టుకుంటుంది. ఆ అంచనాలను ఖర్గే అందుకుంటారా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన విషయం. ఇటీవల జరిగిన మీటింగ్‌లో ఖర్గే చెప్పిన ముఖ్యమైన విషయం ఏంటంటే..మైక్రో మేనేజ్‌మెంట్. అంటే పోలింగ్ బూత్‌లలోని ఓటర్లను వ్యక్తిగతంగా కలవడం. ఎక్కడెక్కడ ఏయే వర్గాల వాళ్లు ఎక్కువగా ఉన్నారో తెలుసుకోవడం. దాని ఆధారంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవడం. ఇదీ ప్రణాళిక. ఇదే సమయంలో చాలా ముఖ్యమైన విషయం చెప్పారు ఖర్గే. "అంతర్గత సమస్యల్ని అనవసరంగా బయట పడేయొద్దు" అని. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సహా మైనార్టీ ఓట్లపైనే మల్లికార్జున్ ఖర్గే ఎక్కువగా దృష్టి పెట్టారు. కొన్ని చోట్ల వాళ్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందన్నది ఆయన చేస్తున్న వాదన. ఖర్గే ముందున్న అతి పెద్ద సవాళ్లలో మరోటి ఇండియా కూటమిలో చీలికలు రాకుండా చూసుకోవడం. ఇది చాలా పెద్ద టాస్క్. ఎన్డీయేని ఢీకొట్టాలంటే కూటమిగానే కలిసుండాలన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. గెలుపోటముల సంగతి పక్కన పెడితే ఈ ఆలోచన సరైందే అయ్యుండొచ్చు. కానీ...కూటమిలో చివరి వరకూ విభేదాలు రాకుండా ఉంటాయా అన్నది అనుమానమే. ఇప్పటికే కాస్త రుసరుసలు మొదలయ్యాయి. సీట్‌ల షేరింగ్ విషయంలో ఖర్గే ఏం చేయనున్నారన్నదీ ఉత్కంఠ రేపుతున్న అంశం. సీట్‌ల షేరింగ్‌లో ఇంకా క్లారిటీ రాకముందే ప్రధాని అభ్యర్థిపై చర్చ జరుగుతోంది. పైగా...మల్లికార్జున్ ఖర్గేని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించారు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనలపై ఖర్గే స్పందించిన తీరు చూస్తుంటే ఆయనకీ ప్రధాని అభ్యర్థిగా నిలబడడం ఆసక్తిగానే ఉన్నట్టు అనిపిస్తోంది. మోదీని ఎదుర్కోవడమే తన తొలి కర్తవ్యం అని..మిగతావి ఎలా జరిగితే అలా జరుగుతాయని అన్నారే తప్ప ఆ ప్రతిపాదనల్ని కొట్టిపారేయలేదు. నిజంగా ఆ పోటీకి అర్హుడే అని పార్టీ వర్గాలు కూడా గట్టిగానే చెబుతున్నాయి. ఏడాది కాలంలోనే పార్టీని తన గ్రిప్‌లో పెట్టుకోగలిగారు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు నమ్మిన బంటుగా ఉండడమే కాకుండా...మిగతా ప్రతిపక్షాలతో కమ్యూనికేషన్‌ని పెంచగలిగారు. వీటికి తోడు కర్ణాటక, తెలంగాణలో విజయం సాధించడం వెనక ఖర్గే పాత్ర తప్పకుండా ఉంది. రెండు చోట్లా మేనిఫెస్టోలు అంత బాగా ప్రజల్లోకి వెళ్లాయంటే అందుకు కారణం ఖర్గే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆయన వ్యూహాలు ఫలించాయి. కానీ ఉత్తరాదిలో మాత్రం ఈ స్ట్రాటెజీ వర్కౌట్ కాలేదు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గహ్లోట్ మధ్య ఉన్న విభేదాలను ఆయన పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయారన్న వాదనలూ ఉన్నాయి. అయితే..అంతకు ముందు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా, జైరాం రమేశ్ మధ్య ఉన్న వైరంతో పార్టీకి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్త పడడంలో మాత్రం సక్సెస్ అయ్యారు మల్లికార్జున్ ఖర్గే. అంతే కాదు. బీజేపీ ఎక్కడైతే బలహీనంగా ఉందో అక్కడ స్వింగ్‌ని తమ వైపు తిప్పుకోడంలో ఖర్గే సిద్ధహస్తుడు అన్న పేరుంది.ఇక రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ న్యాయ్ యాత్రనీ దగ్గరుండి పరిశీలించనున్నారు. ఇది కాంగ్రెస్ ఫేట్‌ని తప్పకుండా మారుస్తుందన్న ధీమాతో ఉన్నారాయన. కానీ...ఇండియా కూటమి చివరి వరకూ విడిపోకుండా కలిపి ఉంచే పెద్ద బాధ్యత ఖర్గేపైనే ఉంది. ఏ మాత్రం తేడా వచ్చినా అది పార్టీపైనే కాకుండా ఆయన నాయకత్వంపైనా ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇప్పుడు అసలు సిసలు సవాల్...లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంచుకోవడం. అలకలు, అసంతృప్తులు లేకుండా జాగ్రత్త పడడం కత్తిమీద సామే. ఈ ఫేజ్‌ని ఆయన ఎలా దాటుతారా అన్నదే చూడాల్సి ఉంది.

# జగన్ కు తలనొప్పిగా సిక్కోలు

శ్రీకాకుళం, జనవరి 5, రాష్ట్రంలో వైకాపా అసెంబ్లీ టిక్కెట్ల వ్యవహారం ఓ కొలిక్కి వస్తున్నా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన ఎనిమిది నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి తలనొప్పిగా మారింది. జిల్లాలో రెండు సీట్లు మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులు ఎవరనేదానిపై తాడేపల్లిలో కుర్చీలాట జరుగుతోంది. ఇంతవరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పలు రూపాల్లో జరుపుకొన్న సర్వేల ప్రకారం అభ్యర్థులను నిర్ణయించడానికి కూడా ఇక్కడ సీనియర్లు అడ్డొస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ప్రకటన ఓ కొలిక్కి వచ్చినా జిల్లాకు సంబంధించి మాత్రం మరో 15 రోజులు సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయని తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. తొలివిడతలో 11, రెండో విడతలో 27 మొత్తం కలిపి 38 అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్త నేతలను ప్రకటించినా జిల్లాలో మాత్రం ఏ నిర్ణయానికీ రాలేకపోతున్నారు. ఇక్కడ సీనియర్లు ఎక్కడికక్కడ పీఠముడి వేయడంతో తేల్చుకోలేక పోతున్నారు. ఇచ్ఛాపురంలో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జి పిరియా సాయి రాజ్ కు టిక్కెట్ ఇస్తారని ఇంతకు ముందే జగన్ మోహన్ రెడ్డి మాటిచ్చారు. అందులో భాగంగానే పిరియా దంపతులు ఇచ్ఛాపురంలో శక్తివంచన లేకుండా కష్టపడు తున్నారు. రెండుసార్లు టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్ చేతిలో ఓడిపోవడంతో ఈసారి సానుభూతితో పాటు సంక్షేమ




పథకాలు కూడా పిరియా సాయి రాజ్ కు కలిసొస్తాదని పార్టీ నమ్ముతోంది. అయితే జిల్లాలో ఉన్న రెవెన్యూ మంత్రి ఇచ్ఛాపురం, పాతపట్నం నియోజకవర్గాల్లో తాను సూచించిన అభ్యర్థులకు టిక్కెట్ ఇవ్వాలని తెర వెనుక నుంచి ఒత్తిడి తెస్తున్నట్టు భోగట్టా. వాస్తవానికి ధర్మాన ప్రసాదరావుకు ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను నిర్ణయించే కేపబిలిటీ ఉంది. కాకపోతే ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఆయన సూచిస్తున్న పేర్లపైనే పార్టీకి అనేక అనుమానాలు ఉన్నాయట. 2004, 2009 ఎన్నికల్లోరాజశేఖరరెడ్డి జిల్లాలో అభ్యర్థులను నిర్ణయించే బాధ్యత ధర్మాన ప్రసాదరావుకే అప్పగించారు. ఈ రెండు పర్యాయాలు జిల్లాలో ఆయన చెప్పిన వారికే సీట్లిచ్చారు. 2009లో అయితే 10 అసెంబ్లీ సీట్లకు గాను 9 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించు కోగలిగారు. రాజశేఖరరెడ్డి ప్రాతినిధ్యం వహించిన కడప జిల్లాతో సహా ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపారు. ఇప్పుడు ధర్మాన ప్రసాదరావు అడుగుతున్న ఇచ్ఛాపురం, పాతపట్నం వైకాపా టిక్కెట్లు ఇస్తే ఆయన గెలిపించగలరా, లేదా అన్న విషయం పక్కన పెడితే ఈ రెండు ప్రాంతాలపైన ఆయనకు పట్టు ఉంది. ఇచ్ఛాపురంలో నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లూ) వంటి మైనార్టీ నేత 2004లో గెలిచినా అందులో ధర్మాన పాత్ర పెద్దది. అలా అని ఈ ఎన్నికలు అలా కనిపించడంలేదు. దానికి తోడు ధర్మాన ప్రసాదరావు సూచిస్తున్న అభ్యర్థి ప్రొఫెసర్ విష్ణుమూర్తిది ఇచ్ఛాపురం నియోజకవర్గమే అయినా ఆయనకు అక్కడ ఎవరితోనూ పరిచయాలు లేవు. దీనికి తోడు పార్టీ చేసిన ఏ సర్వేలోనూ ఆయన పేరు వినపడలేదు. ప్రొఫెసర్ విష్ణుమూర్తి టెక్కలి ఐతమ్ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్స్ విభాగానికి ఇచ్ఛాపురం, పాతపట్నం కోసం ధర్మాన పట్టుఅధిపతిగా ఉన్నారు. రెడ్డిక సామాజికవర్గానికి చెందిన విష్ణుమూర్తిని అక్కడ గెలిపించుకోవడం అంత సులువు కాదు. సిటింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ వరుసగా మూడోసారి గెలవడం సాధ్యం కాదని భావిస్తున్నా నర్తు రామారావు, నర్తు నరేంద్ర యాదవ్ లాంటి నేతలు ధర్మాన వెనుక ఉన్నా విష్ణుమూర్తి అభ్యర్థి అయితే పార్టీలో మెజార్టీ వర్గం సహకరించే పరిస్థితి ఉండదు. జిల్లాలో రెడ్డిక ఓట్లు అన్ని నియోజకవర్గాల్లో పోలరైజ్ కావాలంటే, ఇచ్ఛాపురంలో ఆ సామాజికవర్గానికే సీటివ్వడం తప్పనిసరైతే విష్ణుమూర్తి కంటే పార్టీ కమిట్మెంట్ తో ఉన్న సాడి శ్యాంప్రసాద్ రెడ్డి లాంటి నేతలు ఉన్నారు. కానీ ఇప్పటికీ అక్కడ వైకాపా తరఫున బలమైన నాయకత్వం జెడ్పీ చైర్ పర్సన్ పిరియా దంపతుల తోనే ఉంది. ధర్మాన ప్రసాదరావు ప్రొఫెసర్ విష్ణుమూర్తి పేరును ప్రతిపాదిస్తున్నారని బయటకు పొక్కడంతో ఇంతవరకు ధర్మాన గ్రూపులో ఉన్న సాడి శ్యాంప్రసాదొడ్డి కూడా ఇప్పుడు వెనక్కు వచ్చేశారని తెలుస్తుంది. ఇక పాతపట్నంలో కూడా ధర్మాన ప్రసాదరావుకు బలమైన పట్టు ఉంది. ఇది కాపు సామాజిక వర్గానికి చెందిన నియోజకవర్గమే అయినా ఇక్కడ పార్టీలకు అతీతంగా ధర్మానకు అభిమానులున్నారు. ఇక్కడ కూడా రెడ్డి శాంతిని కాదని తాను సూచించిన అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే గెలిపించుకు వస్తానని చెబుతున్నారట. వాస్తవానికి సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి 80 శాతం టిక్కెట్ జగన్మోహన్ రెడ్డి కన్ఫం చేశారు. ఆ నియోజకవర్గంలో వైకాపా కేడర్లో ఎక్కువ మొత్తం ఆమెను వ్యతిరేకిస్తుందని, వారందర్నీ ఉత్తరాంధ్ర వైకాపా ఇన్చార్జి బొత్స సత్యనారాయణ వద్దకు తీసుకువెళ్లి మిగిలిన 20 శాతం గట్టి చేసుకోవాలని పార్టీ సూచించింది. అయితే ఇంతవరకు పాతపట్నం అసమ్మతి నాయకులను రెడ్డి శాంతి బొత్స వద్దకు తీసుకువెళ్ల లేకపోయారు. కారణం.. అసమ్మతి నేతలంతా ధర్మాన ప్రసాదరావుతో ఉన్నారు. అందుకే ఇక్కడ ధర్మాన తాను చెప్పిన నేతకు టిక్కెటిస్తే గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధిష్టానం ఎటూ తేల్చుకోలేక పోతోంది. ఇక టెక్కలిలో ఐప్యాక్ టీమ్ నిర్వహించిన సర్వేల్లో పేరాడ తిలక్మొందువరుసలో ఉన్నారు. అయితే ఇప్పటికే అక్కడ రెండుసార్లు ఇన్చార్జిలు మారారు. దీంతో ఎవరి పేరు ప్రకటించాలనే దానిపై పార్టీ ఓ నిర్ణయానికి రాలేకపోతోంది. ఆమదాలవలసలో స్పీకర్ తమ్మినేని సీతారామ్కు టిక్కెట్ ఖరారు చేశారన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. అయితే ఈయనకు కూడా శతశాతం ఆమోదం లభించలేదు. ఆమధ్య తాడేపల్లి ఆఫీసుకు పక్కన చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెస్టౌస్లో ఏర్పాటుచేసిన వామ్రూమ్లో స్పీకర్ సీతారామ్కు రెండు పూటలు కౌన్సిలింగ్ చేసినట్లు భోగట్టా. ఇందులో ఒక పూట ముగిసిన తర్వాత బయటకు వచ్చిన సీతారామ్ తనకే టిక్కెటిచ్చారని మీడియాకు లీకులిచ్చారు. కానీ రెండోపూట జరిగిన సమావేశంలో ఆయన చేసిన తప్పులు ఎత్తిచూపి గెలవడానికి ఉన్న దారులేంటని అడిగినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వైకాపా ఎమ్మెల్సీలుగా ఉంటూ పార్టీ ఫిరాయించిన, వైకాపాలో టిక్కెట్ రాకుండా తెలుగుదేశంకు వెళ్తున్న సిట్టింగులపై అసెంబ్లీ ఎన్నికల్లో అనర్హత వేటు వేసే అంశాన్ని స్పీకర్ ముందుంచి వారిని సస్పెండ్ చేసిన తర్వాత మాత్రమే సీతారామ్ అభ్యర్థిత్వం మీద ఒక నిర్ణయానికి వస్తారు. ప్రస్తుత రేసులో అయితే మాత్రం ఆయన ముందే ఉన్నారు. కానీ శతశాతం ఖరారు కాలేదు. ఎటొచ్చీ ఇచ్ఛాపురం రెడ్డిక సామాజికవర్గానికి కేటాయించడంపైనే పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతోంది. 1952 నుంచి జరుగుతున్న ఎన్నికల నుంచి ఇప్పటి వరకు ఏడుగురు రెడ్డిక సామాజికవర్గ అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందులో 1952లో నీలాద్రిరావు రెడ్డి, 1980లో దక్కత అచ్చుతరామయ్య గెలిచారు. వీరు కాకుండా దక్కత ఏకాంబరి,బుద్దాల త్రినాథ రెడ్డిలు చెరో రెండుసార్లుఓడిపోయారు. సంఖ్యాపరంగా ఇక్కడ రెడ్డికసామాజికవర్గం ఎక్కువే ఉన్నారు. అయితే ఈఒక్క కులం ఓట్లతోనే వీరు గెలవలేదు. 2011లో అనధికారికంగా జరిపిన లెక్కలప్రకారం రెడ్డిక ఓటర్లు 31,579 మందిఉన్నారు. ఆ తర్వాత స్థానంలో యాదవులు28,456, శీ 26,232ఉన్నారు. తూర్పుకాపులు 10,600,శ్రీశైన10,246,జాలరి08 18,956,ఒరియా బ్రాహ్మణులు 9,686 మందిఉన్నారు. ఇప్పుడు యాదవులకు ఎమ్మెల్సీఇవ్వడం వల్ల రెడ్డిక, యాదవులు కలిస్తేఇచ్ఛాపురంను కైవసం చేసుకోవచ్చనేదిధర్మాన ఆలోచన. అయితే ప్రొఫెసర్విష్ణుమూర్తికి రెడ్డిక ఓట్లు కనీస స్థాయిలోకూడా పడతాయన్న నమ్మకం లేదు. అలాగేయాదవులు గంపగుత్తగా నర్తు రామారావువెనుక లేరు. మొన్నటికి మొన్న ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్మన్ పిలక రాజ్యలక్ష్మి పేరు పరిశీలనలోకి వచ్చిందో లేదో అప్పుడేఫిర్యాదులు వెలులైపోయాయి.

అలాం టిదివిష్ణుమూర్తికి అధిష్టానం టిక్కెట్ ఇచ్చే సీన్ఉండకపోవచ్చు. ఈ విషయం ధర్మానకుకూడా తెలియంది కాదు. కాకపోతే పిరియాసాయిరాజ్ను తప్పించడం కోసం రెడ్డిక నినాదం ఎత్తుకున్నారని తెలుస్తుంది. వాస్తవానికి పిరియా సాయిరాజ్తోనే వేజర్సామాజికవర్గాలన్నీ ఇక్కడ ఉన్నాయి. ధర్మానచాణక్యం, చక్రం తిప్పడం కుదురుతుందోలేదో కూడా ప్రస్తుతానికి తెలీదు. ఇక్కడరెడ్డిక సామాజికవర్గానికే టిక్కెట్ ఇవ్వాల్సివస్తే పిరియా కుటుంబానికి ఎంపీ స్థానంకేటాయిస్తారన్న ప్రచారం కూడాజరుగుతోంది. ఈ సమీకరణాలన్నీతేలాలంటే మిగతా అన్నిచోట్లా అభ్యర్థులఖరారు పూర్తికావాలి.

## కొండెక్కిన కోడి



ఏలూరు, జనవరి5, : కోడిగుడ్డు ధర మరోసారి కొండెక్కి కూర్చుంది. ఇప్పటికే పప్పులు, బియ్యం, కూరగాయలు తదితర ఆహార పదార్థాల ధరలు పెరగడంతో సామాన్యులు ఏమి తినాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. దీంతోపాటు కార్తిక మాసం ముగియడంతో చికెన్, గుడ్డు ధరలు కూడా అమాంతం పెరిగాయి. గతవారం రూ.200 ఉన్న చికెన్ ఇప్పుడు ఏకంగా రూ. 250 చేరుకోగా.. ఇప్పుడు పెరిగిన ఎగ్ ధరలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ మేరకు గత నెలలో ఒక గుడ్డు ధర రూ.5.50 ఉండగా లాస్ట్ వీక్ రూ.6కు చేరింది. అయితే ఈ వారం మరింత చలి పెరగడంతోపాటు కార్తిక మాసంముగియడంతో రూ.7- 8కి విక్రయిస్తున్నారు. ఒక వారం రోజుల్లోనే డజను గుడ్ల ధర రూ.72 నుంచి రూ.84కు చేరగా.. హోల్సేల్లో గుడ్డు ధర రూ.5.76 ఉండగా, రిటైల్లో రూ.7కు అమ్ముతున్నారు. కొన్ని వీధుల్లో రూ.7.50, రూ.8కూ విక్రయిస్తున్నారు. ఒక ట్రే ఎగ్స్ రేట్ రూ.180 నుంచి రూ.200 పలుకుతుండగా.. రిటైల్ మార్కెట్లో రూ.7 నుంచి రూ.8కి అమ్ముతున్నారు.అయితే గతంలో కరోనా కారణంగా కోడిగుడ్ల వాడకం అధికంగా పెరిగిన సంగతి తెలిసిందే. కాగా మరోసారి రాష్ట్రంలో కరోనా వ్యాప్తి చెందుతుండటంతో గుడ్లకు డిమాండ్ పెరిగింది. దీంతో డిసెంబర్ 28న రూ. 5.90 ఉన్న గుడ్డు జనవరి 2 వరకూ రూ.7కు చేరింది. అలాగే పౌల్ట్రీఫామ్ లో రూ. 5.90కి లభిస్తుందని, దీంతో గిట్టుబాటుకాక తాము రూ.7 అమ్మాల్సివస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. అలాగే ఈ ధరలు రెట్టింపు కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి మూడుసార్లు ఇవ్వాల్సిన గుడ్లు.. ఒకేసారి ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇక చలి తీవ్రతపెరగడంతో కోళ్లు అధికశాతం చనిపోతున్నాయని, దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిందని పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. గత 20 రోజులుగా చలి తీవ్రత పెరిగింది. కోళ్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడి గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిందంటున్నారు. అలాగే కోళ్ల దాణా ధరలు కూడా పెరిగాయని క్వింటాలు సోయాచెక దాణా ధర ఏడాది క్రితం రూ.5 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.7,200, మొకజొన్న క్వింటాలుకు రూ.1,800 నుంచి రూ.2 వేలకు పెరిగిందని వాపోతున్నారు. వాహనదారులు రవాణా చార్జీలు 15 శాతం పెంచడం గుడ్ల ధర పెరగడానికి కారణమని పౌల్ట్రీవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక రాష్ట్రంలో 1,100 కోళ్ల ఫారాలు ఉండగా.. గుడ్ల ఉత్పత్తిలో దేశంలో తెలంగాణది మూడో స్థానం. రాష్ట్రంలో ఏటా 17.67 బిలియన్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. అయినప్పటికీ ఈ నెలలతో ఉత్పత్తి తగ్గడంతో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ముంబై తదితర ప్రాంతాలనుంచి గుడ్లను ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు.

## కాకినాడ నుంచే జనసేనాని పోటీ...!

కాకినాడ, జనవరి 5, :జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాకినాడ నుంచే పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాకినాడపై పవన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. కాకినాడను సొంత నియోజకవర్గంగా మార్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కాకినాడలో 50 వార్డులు ఉంటే ఏయే వార్డులో ఏయే సామాజికవర్గాలు ఎక్కువగా ఉన్నాయో వారి పెద్దలతో ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే 28 వార్డుల పెద్దలతో మంతనాలు పూర్తి చేశారు పవన్ కల్యాణ్. మరో రెండు మూడు రోజుల్లో పవన్ కల్యాణ్ మళ్లీ కాకినాడ వెళ్లబోతున్నారు. కాకినాడ టూర్ లో భాగంగా 22 వార్డులపై సమీక్ష నిర్వహించబోతున్నారని సమాచారం.కాకినాడలో సొంత నివాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు పవన్ కల్యాణ్ సన్నాహాలు చేస్తున్నారని తెలుస్తోంది. కాకినాడ చుట్టు పక్కల విశాలమైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. కాకినాడ నగరం నుంచి పోటీ చేస్తే ఆ ప్రభావం కాకినాడ జిల్లాపై పడే అవకాశం ఉందని అందుకే పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహారంపై పవన్ గతంలో చాలా సార్లు ఫైర్ అయ్యారు. ఆయన రౌడీ యిజాన్ని అణిచి వేస్తానన్నారు. గతంలో వారాహి యాత్ర జరిగినప్పుడు పవన్ కాకినాడ నుంచి పోటీ చేయాలని ద్వారంపూడి సవాల్ చేశారు. అయితే అప్పటికే పవన్ కాకినాడ విషయంలో ఓ నిర్ణయానికి వచ్చారని కానీ వైసీపీ ట్రాప్ లో పడటం ఇష్టం లేక ప్రకటన చేయలేదని అంటున్నారు. ఇప్పుడు టీడీపీతో పొత్తు ఉండటం.. కాకినాడ సిటీలో అత్యధికంగా కాపు సామాజికవర్గ ఓట్లు ఉండటం.. టీడీపీ క్యాడర్ కూడా బలంగా ఉండటంతో.. కాకినాడ నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది. ఎమ్మెల్యే ద్వారంపూడిపై అసంతృప్తి ఉందని జనసేన వర్గాలు గట్టిగా నమ్ముతున్నాయి. ఈ క్రమంలో రెండు, మూడు ప్రైవేటు సంస్థలతో సర్వేలు చేయించుకుంటే.. మంచి మెజార్టీతో గెలుస్తామని పలితం వచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో పవన్.. కాకినాడను ఫైనల్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

## షర్మిలకు అంత సీన్ ఉందా...?



విజయవాడ, జనవరి 5, : తోచీ తోచనమ్మ తోటి కోడలు పుట్టింటికి వెళ్లిందట" ఈ సామెత సోషల్ మీడియాలో వైఎస్ షర్మిలపై వైరల్ అవుతుంది. అయితే ఈ సామెత షర్మిలకు ఎంత వరకూ వర్తిస్తుందన్నది పక్కన పెడితే ఆమె అతి విశ్వాసానికి పోయి ఉన్న ఇమేజ్ కాస్తా పోగొట్టుకునే అవకాశాలు మాత్రం పుష్కలంగానే కనిపిస్తున్నాయి. వైఎస్ షర్మిల మాట తీరును చూస్తుంటేనే అది అర్థమవుతుంది. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని చెప్పడం అతిశయోక్తిగానే కాదు ఆశ్చర్యంగానే కనిపిస్తుంది. తాను పోటీ చేయకపోవడం వల్ల తెలంగాణలో 31 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పడం హాస్యాస్పదంగానే చూడాల్సి ఉంటుంది. విజయమ్మకు ఇబ్బందికరమే తెలంగాణలో పార్టీ పెట్టి... వైఎస్ షర్మిల అసలు తెలంగాణలో పార్టీ పెట్టడవే పెద్ద తప్పు. సీమాంధ్రకు చెందిన నేతగా తెలంగాణలో పార్టీ పెట్టి ఏం చేస్తారని ఆమె వైఎస్సార్టీపీని పెట్టినప్పుడే అందరూ వ్యాఖ్యానించారు. అయితే వైఎస్ మద్దతుదారులతో పాటు జగన్ సైన్యం అండగా ఉంటుందని భావించారు. మూడు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారు. పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రకటిం చారు. అక్కడ పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. చివరకు తాను పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ ను ఓడించడానికి అంటూనే కాంగ్రెస్ ను గెలిపించడానికి తన పార్టీ ఎన్నికలలో పోటీ చేయలేదని చెప్పి పక్కకు తప్పుకున్నారు. దీంతో ఆ పార్టీ నేతలు చాలా మంది బీఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు. పరమార్థం వేరే ఉందట లోటస్ పాండ్ వైపు కూడా... ఇప్పుడు తెలంగాణలో వైఎస్ షర్మిల వెంట ఉంది అతి కొద్ది మంది మాత్రమే. వారిలోనూ పేరున్న నేతలు ఎవరూ లేరు. తెలంగాణ కాంగ్రెస్ కూడా షర్మిలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. ఆమె కూడా తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభినందనలు తెలిపి ఊరుకున్నారు తప్పించి ఎవరినీ కలిసే ప్రయత్నం చేయలేదు. చివరకు షర్మిలను కూడా కాంగ్రెస్ లో ఉన్న నేతలు, గెలిచి మంత్రులుగా ఉన్న వారు కూడా కలవలేదు. అదీ షర్మిలకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న పట్టు అని చెప్పకతప్పదు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో దాదాపు షర్మిల తండ్రి కేబినెట్ లో పనిచేసిన మంత్రులే అధికంగా ఉన్నారు. వైఎస్ రాజకీయ బిక్ష పెట్టిన వారు కూడా లోటస్ పాండ్ వైపు చూడలేదంటే పరిస్థితిని వేరే చెప్పనక్కర లేదు. ఇక ఇదే సమయంలో ఈరోజు వైఎస్ షర్మిల ఢిల్లీకి బయలుదేరి వెళ్లి కాంగ్రెస్ లో చేరిపోయారు. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. సరైన సమయంలో బటన్ నొక్కేశారుగా నష్టమంటూ జరిగితే... షర్మిల చేరితే కాంగ్రెస్ కు వచ్చేది లేదు. పోయేది లేదు. నష్టం అంటూ జరిగితే అది షర్మిలకే తప్ప కాంగ్రెస్ కు కొత్తగా జరిగే నష్టమంటూ ఏదీ ఉండదు. అయితే అన్న జగన్ కూడా ఇవ్వని ప్రాధాన్యత కాంగ్రెస్ నేతలు ఇస్తారంటే ఎలా నమ్ముతావామ్మా అని కొందరు నెటిజన్లు కామెంట్స్ పోస్టు చేస్తున్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ ఏపీ ఎన్నికల్లో వైఎస్ షర్మిలను ఆ పార్టీ తరుపున ప్రచారానికి దించితే అక్కడ పెద్దగా ఉపయోగం ఏమీ ఉండదు. ఏపీలోనూ ఉన్న ఇమేజ్ కూడా పోయే అవకాశాలున్నాయి. ఏదైనా గుప్పిట మూసేంత వరకే.. తెరిచి చూస్తే... అన్న తరహాలో ఇప్పుడు షర్మిల ఏపీలో అడుగు పెట్టి తన పేరుతో పాటు తండ్రి వైఎస్ పేరును బద్నాం చేయడం ఎందుకన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇంతకీ ఆమె ఏపీలో ఏం చేయాలనుకుంటున్నారు? అని కూడా కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇంతకూ ఏపీలోకి వెళ్లి వైఎస్ షర్మిల ఏం చెబుతారు? వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు మార్చి మళ్లీ రాజీవ్ ఆరోగ్యశ్రీ గా పెట్టమంటారా? వైఎస్సార్ ఆసరా పింఛన్లు తీసి సోనియా పింఛన్లు తీసుకు వస్తామని చెబుతారా? వైఎస్సార్ కల్యాణమస్తు పథకానికి ప్రత్యామ్నాయంగా మరో పేరు పెట్టమంటారా? వైఎస్ కుమారుడు జగన్ పరిపాలన బాగా లేదని, కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వస్తే రాజన్న రాజ్యాన్ని తెస్తామని చెబుతారా? ఇవన్నీ వైఎస్ అభిమానుల నుంచి షర్మిలకు దూసుకొస్తున్న ప్రశ్నలు. నిర్ణయం తీసుకున్నంత తేలికైన విషయం కాదు.. ప్రజలను మెప్పించడం.. నమ్మించడం. అందుకే షర్మిల మరోసారి రాంగ్ స్టెప్ వేస్తున్నారన్న వ్యాఖ్యలే ఎక్కువగా రాజకీయ పార్టీల్లో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో నాటకీయత ఉండదు. అంతా వాస్తవరూపంలోనే ఉంటుంది. షర్మిలను ఏపీ ప్రజలు ఎలా చూస్తారన్నది భవిష్యత్ లో తేలనుంది.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి గాయాలు

నెల్లూరు: నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రేగడిచెలిక సమీపంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ యాక్సిడెంట్లో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చంద్రశేఖర్రెడ్డి పీఏ వెంకటేశ్వర్లు ఘటనాస్థలంలోనే చనిపోయారు. విజయవాడ నుంచి నెల్లూరు వస్తుండగా అర్ధరాత్రి ఘటన జరిగింది. . ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు ఉండగా గాయపడినవారిని నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎమ్మెల్సీ తలకు గాయాలయ్యాయి. కారు ముందు వెళుతున్న లారీ టైరు పంక్చరు కావడంతో ఒక్కసారిగా నెమ్మదించిందని, దీంతో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిందని స్థానికులు చెబుతున్నారు. లారీని ఢీకొని డివైడర్పై పడిపోయింది.

## 15 ఏళ్ల వయసులోనే జాన్వీపై అలాంటి దాడి!



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో డీఫ్ పేక్ వీడియోలతో హీరోయిన్లు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో చూస్తూనే ఉన్నాం. నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్న తొలిసారి డీప్ పేక్ బారిన పడటంతో మ్యాటర్ మరింత సంచలనంగా మారింది. అప్పటికే డీప్ పేక్ లు నడుస్తున్నా రష్మిక లాంటి నటి పై డీప్ పేక్ కి గురవ్వడంతో సెలబ్రిటీలంతా ఒక్కసారిగా షాక్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రష్మిక కి మద్దతుగా తారా లోకమంతా నిలిచింది.ఆ తర్వాత పలువురు భామలు డీప్ పేక్ బారిన పడ్డారు. దీంతో డీప్ పేక్ అన్నది సహజంగా మారిపోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ సంచలన వ్యాఖ్యలు చేసింది. డీప్ పేక్ వీడియోకి తానేమి అతీతం కాదని తనకెదురైన అనుభవాన్ని గుర్తు చేసుకుంది. జాన్వీ 15 ఏళ్ల వయసులోనే మార్ఫింగ్ ఫోటోలకు గురైందిట. ఫోటోలతో పాటు తన ముఖంతో వీడియోలు కూడా రిలీజ్ చేసారంది. అయితే ఈ విషయాన్ని అప్పుడు బయట చెబితే పాపులారిటీ కోసం చెప్పాననుకుంటారని సైలెంట్ గా ఉన్నట్లు వెల్లడించింది. పదిహేనేళ్ల వయసంటే? జాన్వీ అప్పుడు ఇంటర్మీడియట్ చదువుతుండొచ్చు. ఇక మార్ఫింగ్ ఫోటోల ట్రెండ్ అన్నది ఇప్పటిది కాదు. చాలా కాలంగా అందుబాటులో ఉంది. ఏఐ రాక ముందు చాలా మంది హీరోయిన్ల ఫేస్ మార్ఫింగ్ వీడియోలు..ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యేవి. కాలక్రమంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో ఆ రకమైన దాడిలో అడ్వాన్స్ టెక్నాలజీలు అందుబా టులోకి రావడంతో ఎక్కడ నుంచి ఏ వీడియో లీక్ అవుతుందో? నన్న టెన్షన్ సెలబ్రిటీల్లో మొదలైంది. తాజాగా ఏఐ తో కొత్త తలనొప్పి తయారైంది. టెక్నాలజీతో ఇన్ని రకాల ఇబ్బందులుంటాయని హీరోయిన్లు అంతా బెంబేలెత్తిపోతున్న సన్నివేశం ఇప్పుడు అన్ని పరిశ్రమల్లోనూ కనిపిస్తోంది.

## సంక్రాంతి రిలీజ్‌లపై తర్జనభర్జన ఫలితమిదీ!



సంక్రాంతి అంటేనే సినిమాల హడావిడి. ఒకదానితో ఒకటి పోటీపడుతూ రిలీజ్ లకు ప్లాన్ చేయడం కొన్ని ఇబ్బందికర పరిస్థితుల్ని సృష్టిస్తుంది. అయితే సమస్య పరిష్కారం కోసం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయగా సమావేశంలో పలు ఆసక్తికర విషయాలు చర్చించారు. తాజా సమావేశంలో ప్రధానంగా సంక్రాంతి సందర్భంగా విడుదలయ్యే తెలుగు సినిమాల థియేటర్లు, వ్యాపార సమస్యలపై దృష్టి సారించారు. విడుదలైన ప్రతి సినిమా మంచి బిజినెస్ చేసి నిర్మాతకు లాభాలు రావాలనే అభిప్రాయం ఈ వేదికపై వ్యక్తమైంది.నిర్మాత దిల్ రాజు మాటాడుతూ?సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు న్యూస్ ఛానెల్‌లు ఎల్లప్పుడూ పరిశ్రమకు మద్దతు ఇస్తాయి. అయితే కొన్నిసార్లు వారికి వచ్చే వార్తల వల్ల వ్యక్తిగత నష్టం జరుగుతుంది. సంక్రాంతి పండుగకు సినిమాల పోటీ ఎప్పుడూ ఉంటుంది.. అయితే 15 రోజుల క్రితం నిర్మాతల సమావేశంలో వేం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించడంతో ఈగిల్ టీమ్ వెనక్కి తగ్గింది. ఛాంబర్ వారు అడగ్గా, విశ్వ ప్రసాద్, వివేక్ , హీరో రవితేజ బరిలో వెనక్కి తగ్గడానికి అంగీకరించారు. మిగిలిన నాలుగు చిత్రాలకు కొన్ని స్క్రీన్‌లు లభించి వ్యాపారం చేసే అవకాశం వచ్చింది. బరిలో నుంచి తప్పుకున్న ఈగిల్ టీమ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి రేసులో ఉన్న సినిమా లపై నిర్ణయం తీసుకో వడా నికి తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి నిర్మాతల సమావేశం నిర్వహిం చాయి. ఆ సమావేశానికి నిర్మాతల ందరూ వచ్చి తమ సమ స్యలు చెప్పుకున్నారు. సంక్రాం తి బరిలో నుంచి తప్పుకున్న ఈగిల్ మూవీ టీమ్ కి కృతజ్ఞతలు అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రెస్‌మీట్ ముఖ్య ఉద్దేశం సంక్రాంతికి సినిమాలు సజావుగా విడుదల కావడం. ఈసారి కూడా చాలా సినిమాలు సంక్రాంతికి విడుదలవుతున్నాయి. 15 రోజుల క్రితం ఛాంబర్ తరపున చాలా మంది నిర్మాతలను పిలిపించి గ్రౌండ్ రియాలిటీ .. బిజినెస్ గురించి మాట్లాడారు. ఆ మీటింగ్ లో ఎదుటివారు ఆలోచించి వెనక్కి తగ్గారు.. ఈగిల్ మూవీని వాయిదా వేశారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నుండి పీపుల్స్ మీడియా విశ్వప్రసాద్ , వివేక్, హీరో రవితేజ కు ధన్యవాదాలు. ఇందులో ఎవరికీ వ్యక్తిగత లాభం లేదని, అందరి సినిమాల మేలు కోసమే ఈ నిర్ణయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి నుండి అనుపమ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి బరిలోకి దిగిన ఈగిల్ టీం పీపుల్స్ మీడియా విశ్వ ప్రసాద్‌గారికి, వివేక్‌గారికి, హీరో రవితేజగారికి ధన్యవాదాలు. ఇది మన సినీ పరిశ్రమలోని ఐక్యతను తెలియజేస్తోంది అని అన్నారు. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు దిల్ రాజు, కార్యదర్శి దామోదర్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి సునీల్ నారంగ్, అనుపమ్ రెడ్డి, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వప్రసాద్, నిర్మాతలు నిరంజన్. రెడ్డి, వివేక్ కూచిబొట్ల, చిత్తూరు శ్రీను, వెంకట్ బోయినపల్లి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## సత్యభామ పోలీస్ పవర్




నటి కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఆమె ఇందులో పోలీస్ ఆఫీసర్ పాత్రని పోషిస్తోంది. ఈ చిత్రాన్ని బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. శశికిరణ్ తిక్క సమర్పకులు. సుమన్ చిక్కాల దర్శకుడు. సత్యభామ చిత్రీకరణ డిసెంబర్ వరకు జరిగింది. భారీ షెడ్యూల్ పూర్తిచేశారు. 35 రోజుల పాటు జరిగిన షెడ్యూల్‌తో తొంభై శాతం చిత్రీకరణ పూర్తయింది. కాజల్‌పై యాక్షన్ సీన్స్, ఫైట్ మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో వీటిని తెరకెక్కించారు.

కాజల్ యాక్షన్ మోడ్‌లో కనిపించడం ఇదే ప్రథమం. ఎంతో శ్రమించి వీటిని పూర్తిచేసింది. త్వరలో బ్యాలెన్స్ చిత్రీకరణ పూర్తిచేసి విడుదల తేదీని వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రంలో కాజల్‌తో పాటు ప్రకాష్‌రాజ్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.

## మంచి కంటెంట్ ఉన్న సినిమా

ప్రణవ్, షజ్జ శ్రీ హీరో, హీరోయిన్లుగా శ్రీనాథ్ పులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మిస్తున్న సినిమా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'. ఈ సినిమాలోని రెండో సాంగ్ 'చల్లగాలి..' అంటూ సాగే రొమాంటిక్ వీడియో సాంగ్‌ని రిలీజ్ చేశారు.

ఇప్పటివరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వడమే కానీ ఫస్ట్ టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్‌కి ముందే రిలీజ్ చేయడం విశేషం.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, '2000 బ్యాక్‌డ్రాప్ నేటివిటీకి తగినట్టుగా సినిమాను తీసుకొచ్చారు. విజువల్స్ చాలా బాగున్నాయి. మంచి కంటెంట్ ఉన్న సినిమా' అని చెప్పారు.



షజ్జ శ్రీ, ప్రణవ్

'ఈ కాలంలో ప్రైవేట్ కాలేజీలు తప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాల అనే మాట చాలా తక్కువ వినిపిస్తోంది. పుంగనూరు గ్రామంలో జరిగిన ఒక రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా తెరకెక్కించాం' అని దర్శకుడు శ్రీనాథ్ పులకురం చెప్పారు.


నిర్మాత భువన్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనాథ్ మంచి కాన్సెప్ట్‌తో కొత్త కథగా ఈ సినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నాడు' అని తెలిపారు. 'డైరెక్టర్ శ్రీనాథ్ నన్ను నమ్మి సెలెక్ట్ చేశారు. షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటూ ఒక యాక్టర్‌గా ఎదగాలనుకుంటున్న నన్ను హీరోను చేశారు' అని హీరో ప్రణవ్ చెప్పారు. హీరోయిన్ షజ్జ శ్రీ మాట్లాడుతూ, 'చిన్మయి పాడిన 'చల్లగాలి..' పాట మంచి సక్సెస్ అవుతుంది' అన్నారు.

## 'ఈగల్'.. సంక్రాంతికి లేదు



సంక్రాంతి సినిమాల జాబితా నుంచి 'ఈగల్' తప్పుకున్నట్లు తెలుస్తోంది. తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు నేతృత్వంలో కొన్ని రోజులుగా చిత్ర నిర్మాతలతో చర్చలు నడుస్తున్నాయి. వరుసగా ఐదు పెద్ద సినిమాలు విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో 'ఈగల్' విడుదల వాయిదా పడింది. ఇది జనవరి 26న వస్తున్నట్లుగా సమాచారం. అదే రోజు రవి తేజ పుట్టినరోజు కావటం, రిపబ్లిక్ దినోత్సవం కూడా కావడంతో 'ఈగల్' సినిమాకి ఎక్కువ థియేటర్లు దొరికేటట్టుగా చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ చిత్ర నిర్మాతలు వెనక్కి తగ్గారు.

## 'గుంటూరు కారం' రాజీ



మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషనల్లో వస్తోన్న 'గుంటూరు కారం' చిత్రం నుంచి మీనాక్షి చౌదరి లుక్‌ను గురువారం విడుదల చేశారు. ఇందులో ఆమె పాత్ర పేరు రాజీ. మహేష్ బాబు మరదలుగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు మూడు పాటలు విడుదల చేశారు. ఇక ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, మహేష్ బాబు తాతగా కనిపించబోతున్నారు. రమ్యకృష్ణ, జయరాం, రావు రమేష్, మురళి శర్మ, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు నటిస్తున్నారు. జనవరి 12న ఈ చిత్రం విడుదలవుతోంది.

## అమీర్ ఖాన్ ఇంట పెళ్లిసందడి



బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్, రీనా దత్తల కుమార్తె ఐరా ఖాన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. బంధువులు, స్నేహితుల సమక్షంలో తన ప్రియుడు, ఫిట్‌నెస్ ట్రైనర్ నుపుర్ శిఖరేను ఆమె వివాహమాడారు. ముంబయిలోని ఓ హోటల్ జనవరి 3 రాత్రి ఈ వివాహ వేడుక నిర్వహించారు. రిజిస్టర్ మ్యారేజీతో ఈ జంట ఒక్కటయ్యారు. వివాహం అనంతరం అదే హోటల్‌లో రిసెప్షన్ జరిగింది. ఐరా ఖాన్ సినీ ప్రియులకు సుపరిచితమే. 'మెంటల్ హెల్త్ సపోర్ట్ ఆర్గనైజేషన్' సంస్థ వ్యవస్థాపకురాలు, సీఈవో అయిన ఆమె తరచూ మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతుంటారు. ఈ వివాహానికి ముందు నుపుర్ తన నివాసం నుంచి జాగింగ్ చేస్తూ హోటల్‌కు చేరుకున్నారు. జాగింగ్ దుస్తుల్లోనే ఐరాను వివాహం చేసుకున్నారు. ఈ నెల 8న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈ జంట మరోసారి వివాహ వేడుక జరుపుకోనుంది. జనవరి 13న ముంబయిలో వివాహ విందు ఏర్పాటు చేయనున్నారు.

## హను-మాన్ ఆద్యంతం అత్యద్భుతం

\- నిర్మాత నిరంజన్‌రెడ్డి



డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జ కాంబోలో రూపొందిన సినిమా 'హను-మాన్'. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈనెల 12న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కె నిరంజన్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు.

'నిర్మాతగా ఇది నా మొదటి సినిమా. తొలి సినిమానే ఇంత గ్రాండ్ స్కేల్‌లో చేయడం, సంక్రాంతికి సినిమాని విడుదల చేయటం చాలా సంతోషంగా ఉంది. సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో కూడిన సూపర్ హీరో జోనర్ మూవీ ఇది. ఆంజనేయ స్వామి చిరంజీవి. ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉన్నారని మనం నమ్ముతాం. హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో. ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈ సినిమా చూసి బయటికి వచ్చినపుడు అది ఫుల్ ఫిల్ అవుతుంది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఫీలౌతారు. ఒక్కమాటలో చెప్పాలంటే సినిమా ఆద్యంతం అత్యద్భుతంగా ఉంటుంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ విజన్. ఈ కథ చెప్పినప్పుడే గ్లోబల్ ఆడియన్స్‌ని ఆకట్టుకునేలా ఉంది. మార్వెల్ డీసిలా మన ఇండియన్ సినిమాకి ఒక ఫ్రాంచైజ్ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజ్ ఉండాలని ఈ సినిమా చేశాం. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ కూడా అద్భుతంగా జరిగింది. తెలుగు రాష్ట్రాలలో కేవలం థియేట్రికల్‌గా 20కోట్లు జరిగింది. మాకున్న స్టార్ కాస్ట్‌కి ఇది హ్యూజ్ నెంబర్. ఓవర్సీస్, కర్ణాటక, నార్త్ ఇండియాతో పాటు నాన్ థియేట్రికల్‌లో చాలా మంచి బిజినెస్ జరిగింది. సంక్రాంతికి దాదాపు ఏడెనిమిది సినిమాలు ఉన్నాయి. అయితే మా ప్రాజెక్ట్ వరకూ విజయంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. బాలీవుడ్‌లో దాదాపు 200 స్క్రీన్స్‌లో రిలీజ్ చేస్తున్నాం. చిరంజీవి ఈ సినిమాలో ఉన్నారా లేదా అనేది సర్ప్రైజ్. సినిమాలో ఎన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయనేది తెరపై చూసినప్పుడే తెలుస్తుంది (నవ్వుతూ). చిరంజీవి ప్రీరిలీజ్ ఈవెంట్‌కి వస్తున్నారు. ఇందులో కోటి అనే సర్ప్రైజ్ రోల్ ఉంది. దీనికి రవితేజ వాయిస్ ఓవర్ చెప్పడం ఆనందంగా ఉంది'.

## మంగగా మీర్నా మీనన్



నాగార్జున నటిస్తున్న 'నా సామిరంగ' చిత్రం సంక్రాంతికి ప్రేక్షకులను అలరించనుంది. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంగ పాత్రలో నటి మిర్నా మీనన్ నటిస్తోంది. ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేశారు. ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలు మిళితం చేస్తూ రూపొందుతున్న చిత్రం నా సామిరంగ. నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ నాయికగా నటిస్తోంది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.